
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 279 | గురువారం 4-06-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

# పవన్ కళ్యాణ్‌ని తరిమికొట్టండి

## పొదిల వెంకట్ పిలుపు




హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్/ జూన్ 3

తెలుగు ప్రజల్ని విడదీస్తూ ఆంధ్ర తెలంగాణ ప్రజలకు ప్రజల మధ్యలో విద్వేషాలు రెచ్చగొడుతున్న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను తెలంగాణలో తిరగనివ్వకుండా తరిమికొట్టాలని పిపిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పొదిల వెంకట్ పిలుపునిచ్చారు. సీనియర్ పాత్రికేయులు రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఒక సందర్భంలో చిన్న కామెంట్ చేస్తే దానిమీద పెద్ద రాద్ధాంతం చేస్తున్న జనసేన నాయకుల తీరు ఆయన గర్జించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా తెలంగాణలో ఆంధ్ర పెత్తందారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని వీరిని అరికట్టాలంటే పవన్ కళ్యాణ్ లాంటి సమైక్యవాదిని దుర్మార్గున్ని తెలంగాణ రాష్ట్రంలో తిరగనీయకుండా కట్టడి చేయాలని ఆయన తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రశాంత వాతావరణంలో ఆంధ్ర తెలంగాణ ప్రజలందరూ కలిసిమెలిసి జీవిస్తున్న ఈతరణశీలో పవన్ కళ్యాణ్ తన స్వార్ధపూరిత కుట్రలతో తెలంగాణ ప్రజలను రెచ్చగొడుతూ తెలంగాణ మీ అబ్బ సొత్త అంటూ కామెంట్లు చేయడం కడు సోచలియమని ఆయన ఆక్షేపించారు. ప్రజారాజ్యం పార్టీ పెట్టిన చిరంజీవి ఆంధ్ర తెలంగాణ ప్రజలను ఎంతో ప్రేమిస్తూ హుందాగా ప్రవర్తించిన తీరును ఆయన కొనియాడుతూ

-మిగతా 2 లో





# పందెం కాస్తే నేరమే!

## ఆన్‌లైన్ గేమింగ్‌పై సుప్రీం ఆర్డర్

- రాష్ట్రాల నిషేధ చట్టాలు పూర్తిగా చెల్లుతాయి: సుప్రీంకోర్టు
- బెట్టింగ్ వ్యాపారం ఎవరికీ 'మౌలిక హక్కు' కాదు
- హైకోర్టుల తీర్పులను పక్కనబెట్టిన అత్యున్నత న్యాయస్థానం
- ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ నిర్వాహకులకు గట్టి ఎదురుదెబ్బ
- యువత ఆత్మహత్యలు, సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న బెంచ్
- దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమం


న్యూఢిల్లీ, సామాజిక తెలంగాణ న్యూస్/ జూన్ 3

ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నైపుణ్యంతో కూడిన ఆటలైనా సరే.. డబ్బులు పెట్టి బెట్టింగ్ కాస్తే రాజ్యాంగ రక్షణ ఉండదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు చేసిన చట్టాలు పూర్తిగా చెల్లుతాయని స్పష్టం చేసింది. ఆన్‌లైన్ జూదాలను నిషేధించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంటుందని వెల్లడించింది. బెట్టింగ్ వ్యాపారం ఎవరికీ 'మౌలిక హక్కు' కాదని ధర్మాసనం తేల్చిచెప్పింది.

-మిగతా 2 లో

## అమెరికాలో త్రివర్ణ పతాకానికి అవమానం

- నోట్లో సిగరెట్‌తో బూతులు.. కొందరు అమెరికన్ల వత్తాసు!
- క్లేటన్ వాకర్‌గా గుర్తింపు.. వెలుగులోకి వచ్చిన విద్వేష ఉదంతం
- ఇండియన్ల జనాభా పెరుగుదలపై అక్కసు: స్థానిక ఘర్షణల నేపథ్యం
- సామాజిక మాధ్యమాల్లో వైరల్.. ప్రవాస భారతీయుల్లో తీవ్ర ఆగ్రహం



2

# తెలంగాణ -తురింగియా మధ్య కీలక ఒప్పందం

## సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పరస్పర సహకారం

- యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు: సీఎం రేవంత్ రెడ్డి
- రంగంలోకి 'యాంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ', ఏటీసీలు
- జర్మనీ అవసరాలకు తగ్గట్టుగా తెలంగాణ యువతకు శిక్షణ
- త్వరలోనే తెలంగాణకు జర్మన్ సెమీకండక్టర్ కంపెనీల ప్రతినిధి బృందం
- 'తెలంగాణ రైజింగ్ - 2047' విజన్‌పై జర్మనీ ప్రతినిధుల ప్రశంసలు

హైదరాబాద్, సామాజిక తెలంగాణ న్యూస్/ జూన్ 3

తెలంగాణ, జర్మనీలోని తూరంగియా రాష్ట్రాల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పరస్పర సహకారం కోసం తెలంగాణ ప్రభుత్వం, థురింగియా రాష్ట్ర ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. జర్మనీ తురింగియా రాష్ట్ర సీఎం మారియో వోయిట్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో సీఎం ఎ. రేవంత్ రెడ్డితో బుధవారం ప్రత్యేకంగా సమావేశం కాగా, ఈ భేటీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

-మిగతా 3 లో






# పెరిగిన భూముల ధరలు

- రేపటి నుంచి అమల్లోకి
- క్షత్రస్థాయి అధ్యయనం ఆధారంగా మార్కెట్ విలువల సవరణ
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

– హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్/ జూన్ 3

రాష్ట్రంలో సవరించిన భూముల మార్కెట్ విలువలు శుక్రవారం నుంచి అమల్లోకి వస్తాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామని అన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనం ఆధారంగా కొత్త విలువలను నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో భూముల విలువలను సవరించాలనీ, కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న ధరలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం మేరకు భూముల ధరలను సవరించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఆర్థిక నిపుణులు అరవింద్ సుబ్రమణ్యం ఇచ్చిన నివేదిక ప్రకారం ఉన్నతాధికారుల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని విస్తృత స్థాయిలో అధ్యయనం నిర్వహించిన

-మిగతా 2 లో



# కర్నాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణం

- ఉప ముఖ్యమంత్రిగా జీ. పరమేశ్వర్..
- మొత్తం 13 మందితో సరికొత్త క్యాబినెట్
- రాజ్యాంగ మినీ బుక్‌తో ప్రమాణం..
- వేదికపై సాష్టాంగ నమస్కారం చేసిన డీకే
- సిద్ధరామయ్య, ఖర్గే తనయులకు దక్కిన మంత్రి పదవులు
- హాజరైన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి

బెంగళూరు, సామాజిక తెలంగాణ న్యూస్/ జూన్ 3

కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. డీకే శివకుమార్‌తో గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనతో పాటు మరో 13 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో హోం మంత్రిగా ఉన్న జి.పరమేశ్వర కర్ణాటక ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేశారు. తన సీనియర్ అయిన

-మిగతా 2 లో


# దీదీకి ఊహించని షాక్



- 58 మంది ఎమ్మెల్యేల తిరుగుబాటు
- స్పీకర్‌కు లేఖ.. రితబ్రతను ప్రతిపక్ష నేతగా గుర్తించాలని వినతి
- ప్రత్యేక బస్సుల్లో అసెంబ్లీకి.. మరో ఇద్దరు కూడా సిద్ధం!
- మమత చేతుల్లో మిగిలేది 20 మందేనా?
- అభిషేక్ కల్యాణ్ బెనర్జీ ప్రతిపాదన వర్సెస్ తిరుగుబాటుదారుల డిమాండ్
- టీఎంసీకి ప్రతిపక్ష హోదా కూడా గండంలోనే!
- సస్పెన్షన్ వేటు.. ఫోర్జరీ ఆరోపణల నేపథ్యం

2

# ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం



- 21 మంది దుర్మరణం
- మాల్వియా నగర్ 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్' బేస్‌మెంట్‌లో మొదలైన మంటలు
- ప్రమాద సమయంలో హోటల్‌లో 40 మందికి పైగా.. బాధితుల్లో విదేశీయులు!
- రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది.. 20 మందికి పైగా తీవ్ర గాయాలు
- అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల ఎక్స్‌గ్రేషియా

2

# తెలంగాణ -తురింగియా మధ్య కీలక ఒప్పందం

మొదటి తరువాయి

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఉపాధి రంగంలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయని... ముఖ్యంగా ఏఐ ప్రభావంతో సంప్రదాయ ఉద్యోగాల స్థానంలో కొత్త అవకాశాలు వస్తున్నాయని అన్నారు. జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలకు అవసరమైన నైపుణ్యాలతో తెలంగాణ యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీలు), పాలిటెక్నిక్ కళాశాలల్లో బోధన విధానాలను మార్చేందుకు తురింగియా సహకారం కావాలని కోరారు. సీఎం రేవంత్యాఖ్యలకు స్పందించిన... తురింగియా సీఎం మారియో వోయిట్... తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు రూపొందించేందుకు తమ పరిశ్రమలు, విద్యాసంస్థలు సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జర్మనీలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఏమిటో గుర్తించి, వాటికి అనుగుణంగా తెలంగాణ యువతకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా ఇప్పటికే జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో యువతకు అత్యాధునిక నైపుణ్యాలు అందిస్తున్నామని, తురింగియా ప్రతినిధులు ఈ కార్యక్రమాలను ప్రత్యేకంగా వెళ్లి పరిశీలించవచ్చని సూచించారు. పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి రంగాల్లో తెలంగాణకు కొత్త అవకాశాలు అందజేయనున్న ఈ ఒప్పందం రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందించే దిశగా కీలక అడుగుగా మారనుందని... సీఎం రేవంత్ నాయకత్వంలో తెలంగాణ ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తుండగా, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల రాష్ట్రాలు తెలంగాణతో భాగస్వామ్యం కోసం ముందుకు రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచిందనే అభిప్రాయం వ్యక్తమవుతోందని అన్నారు. తురింగియా సీఎం మాట్లాడుతూ సెమీకండక్టర్ రంగానికి చెందిన జర్మన్ కంపెనీల ప్రత్యేక బృందాన్ని తెలంగాణకు పంపేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇక్కడి అవకాశాలను పరిశీలించి పెట్టుబడులపై చర్చలు జరుపుతామన్నారు. అయితే, ఈ ప్రతిపాదనను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్వాగతిస్తూ ఇప్పటికే హైదరాబాద్‌లో అనేక అంతర్జాతీయ సెమీ కండక్టర్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నా యని చెప్పారు. త్వరలోనే తయారీ రంగంలో కూడా తెలంగాణ ముందంజలో నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీల పనులను జర్మనీ ప్రతినిధులు ప్రశంసించారు. ఈ సమావేశంలో తురింగియా సీఎం మారియో వోయిట్ తెలంగాణను భారతదేశంలో అభివృద్ధి, ఆవిష్కరణలకు కేంద్రబిందువుగా అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన 'తెలంగాణ రైజింగ్ - 2047' విజన్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ సాధించిన అభివృద్ధి ప్రత్యేకమైనదిగా వ్యాఖ్యానించారు. భారత-జర్మనీ సంబంధాల్లో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉందని... ఇంతటి వృద్ధి సాధించిన రాష్ట్రంతో భాగస్వామ్యం కావడం తమకు గౌరవంగా ఉందని వివరించారు. రెండు ప్రాంతాలకు ప్రయోజనం చేకూరేలా కలిసి పనిచేయాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.


# దీదీకి ఊహించని షాక్

- 58 మంది ఎమ్మెల్యేల తిరుగుబాటు
- స్పీకర్‌కు లేఖ.. రితబ్రతను ప్రతిపక్ష నేతగా గుర్తించాలని వినతి
- ప్రత్యేక బస్సుల్లో అసెంబ్లీకి.. మరో ఇద్దరు కూడా సిద్ధం!
- మమత చేతుల్లో మిగిలేది 20 మందేనా?
- అభిషేక్ కల్యాణ్ బెనర్జీ ప్రతిపాదన వర్సెస్ తిరుగుబాటుదారుల డిమాండ్
- టీఎంసీకి ప్రతిపక్ష హోదా కూడా గండంలోనే!
- సస్పెన్షన్ వేటు.. ఫోర్జరీ ఆరోపణల నేపథ్యం




ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీకి షాక్ తగిలింది. 58 మంది ఎమ్మెల్యేలు పార్టీపై తిరుగుబాటు చేశారు. వారంతా కలిసి ఏకంగా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ సమర్పించారు. పార్టీ నుంచి సస్పెండ్ అయిన రితబ్రతా బెనర్జీని తమ పార్టీ తరఫున అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా గుర్తించాలని స్పీకర్‌ను కోరారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ స్పీకర్ రతీంద్ర బోస్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం వీరంతా ప్రత్యేక బస్సుల్లో బెంగాల్ అసెంబ్లీకి చేరుకున్నారు. తిరుగుబాటు ఎమ్మెల్యేలకు రితబ్రతా బెనర్జీ నాయకత్వం వహిస్తున్నారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. టీఎంసీలో 60 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. వీరిలో 58 మంది ఎమ్మెల్యేలు ప్రతిపక్ష నేతగా రితబ్రత పేరు సూచిస్తూ మద్దతు నిలిచారు. ఆయన చెప్పినట్లు పార్టీపై 60 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తే మమత పార్టీలో 20 మంది ఎమ్మెల్యేలు మాత్రమే మిగులుతారు. అయితే, ఈ అంశంపై ఇప్పటివరకు మమతా బెనర్జీకానీ, టీఎంసీ అగ్రనాయకత్వం కానీ స్పందించలేదు. మరోవైపు టీఎంసీ అగ్రనేత అభిషేక్ కల్యాణ్ బెనర్జీ తాజాగా ఎక్స్‌లో స్పందించారు. తన పార్టీ తరఫున అసెంబ్లీలో హోదాలకు సంబంధించి కీలక ప్రతిపాదనల్ని స్పీకర్‌కు పంపించారు. ఆయన ప్రకారం.. శోభన్‌దేవ్ ఛట్టోపాధ్యాయను ప్రతిపక్ష నేతగా గుర్తించాలని కోరారు. కానీ, ఇప్పుడు అత్యధిక శాతం ఎమ్మెల్యేలు రితబ్రతకు మద్దతు పలకడంతో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి. రితబ్రతనే ప్రతిపక్ష నేతగా గుర్తిస్తే మమత ఆధ్వర్యంలోని టీఎంసీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదు. ఇటీవలే రితబ్రతతోపాటు సందీపన్ సాహను కూడా టీఎంసీ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. పార్టీ అగ్రనాయకత్వం తమ సంతకాలను ఫోర్జరీ చేసిందని వీరు ఫిర్యాదు చేయడంతో టీఎంసీ వీరిని సస్పెండ్ చేసింది.

# ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం



న్యూఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదం కారణంగా 21 మంది చనిపోగా.. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మల్వియా నగర్‌లోని, హౌజ్ రాణీ లైన్‌లో ఐదంతస్తుల భవనం ఉంది. భవనం బేస్‌మెంట్‌లో 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్' ఉంది. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకుని 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో 40 మందికి పైగా జనం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది మధ్య ఆసియా, ఆఫ్రికాకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియరావాల్సి ఉంది. హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ఆరోగ్యం ఉంటేనే సంపద

మొదటి తరువాయి

తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ హాస్పిటల్లోని స్కానర్ సౌత్ ఇండియాలోనే లేదని చెప్పుకొచ్చారు. లలిత ఆస్పత్రి 600 పడకల సామర్థ్యంతో 900 మంది సిబ్బందితో ప్రారంభమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. 32 విభాగాలకు వైద్యసేవలు అందించే ఏకైక కేంద్రం ఇదని వివరించారు. ప్రజల్లో నమ్మకం, విశ్వసనీయత ఉంటేనే.. ఏ వ్యవస్థ అయినా మనుగడ సాధ్యమని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యం కాపాడేందుకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచి అలవాట్లతోనే ఆరోగ్యం కాపాడుకోవచ్చని చెప్పారు. యోగా, ధ్యానం చేస్తే అనారోగ్యం దరిచేరదని పేర్కొన్నారు. మనిషికి ఆరోగ్యాన్ని మించిన ఆస్తి లేదని సీఎం చంద్రబాబు తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న వారే నిజమైన ధనవంతులని చెప్పుకొచ్చారు. ఆరోగ్యవంతులైన పౌరులు ఆరోగ్యకరమైన దేశాన్ని తయారు చేస్తారని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. స్జబెక్టు అర్థం చేసుకుని వైద్య ఆరోగ్య శాఖను చక్కగా నిర్వహిస్తున్నారని చెప్పారు. సంజీవని పేరుతో డిజిటల్ హెల్త్ రికార్డు ప్రాజెక్టు తెస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని అత్యుత్తమ వైద్య పరిజ్ఞానం తెచ్చి ప్రజలకు ఇస్తామని అన్నారు. వ్యాధులు రాకుండా ఏం చేయాలో, వ్యాధి నిర్ధారణ నివారణకు సంబంధించి అత్యుత్తమ విధానాలు అమలు చేస్తామని తెలిపారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ తెచ్చి రెండున్నర లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తామని స్పష్టం చేశారు. పేదల ఆరోగ్యం కాపాడేందుకు ఏం చేయాలో అన్నీ చేస్తామని.. కానీ అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. తినే తిండి, మంచి అలవాట్లు, మన పరిసరాలు, మనం ఆలోచించే విధానం ఆరోగ్యానికి చాలా ముఖ్యమని వివరించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మనం తినే ఆహారం మన ఆరోగ్యాన్ని కాపాడేలా ఉండాలని అన్నారు. గతంలో పంటలను రసాయన ఎరువులు, పురుగు మందులు వేయకుండా పండించామని ప్రస్తావించారు. జగన్ హయాంలో నాసిరకం మద్యం కారణంగా చాలామందికి ఆరోగ్య సమస్యలు వచ్చాయని అన్నారు. వైసీపీ హయాంలో దుర్మార్గమైన నిర్ణయంతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ధ్వజమెత్తారు. క్వాంటం, ఏఐ, డేటా సెంటర్, డిఫెన్స్ రీసెర్చ్ వంటి విభిన్న సాంకేతిక రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని వ్యాఖ్యానించారు. ఇంట్లోనే ఉంటూ ఫోన్లు వాడితే ఎలా...? కుటుంబ సభ్యులు నేరుగా మాట్లాడుకోవాలని సూచించారు. పది నిమిషాలు వ్యాయామం చేయటానికి ఓపిక లేకపోతే ఎలా..? అందుకే అనారోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ని తరిమికొట్టండి

మొదటి తరువాయి




అదే కోవలో పవన్ కళ్యాణ్ కూడా అనుసరిస్తాడు అనుకున్న ఈ తరుణంలో డిప్యూటీ సీఎం గా పదవి వచ్చిన తర్వాత కళ్ళు నెత్తికెక్కి అహం భావంతో ప్రకాల్బాల్ పలుకుతున్న పవన్ కళ్యాణ్ జనసేన నాయకులను తెలంగాణలో బలోపేతం కాకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన బడా పరిశ్రమ వ్యక్తులకు బడ పొలిటిషియల్సుకు తెలంగాణలో ఇంకా ఏం పని ఉందని ఇక్కడ ఊరేగుతూ ఆంధ్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఆంధ్ర నాయకులు తెలంగాణను విడిచి ఆంధ్రప్రదేశ్లో జీవిస్తూ ఆంధ్ర ప్రజలకు మనోధైర్యం కల్పించడానికి ఆ రాష్ట్రంలో జీవించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మీ రాజకీయాల పబ్బం కోసం తెలంగాణ ప్రజలను రెచ్చగొడితే ఊరుకునే ప్రసక్తే లేదని టీపీఎఫ్ అధ్యక్షులైన పొదిల వెంకట్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వీర సెల్లుతున్న ఈ క్రమంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సస్యశ్యామలం అవుతూ ప్రశాంతంగా జీవిస్తున్న ఈ కాలంలో ఇలాంటి ప్రాంతీయతత్వ విద్వేషాలు రెచ్చగొడుతూ పాపం కట్టుకోవాలని చూస్తున్నా ఆంధ్ర నాయకుల పెత్తందారుల ఆగడాలు సహించే ప్రసక్తేలేదని వెంకట్ హెచ్చరించారు.

# పందెం కాస్తే నేరమే!

మొదటి తరువాయి

దీంతో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులకు, గేమింగ్ కంపెనీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వాల నిషేధ చట్టాలను కొట్టివేస్తూ మద్రాస్, కర్ణాటక హైకోర్టులు ఇచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యాంగం ప్రకారం బెట్టింగ్, జూదం అంశాలపై చట్టాలు చేసే సర్వాధికారాలు రాష్ట్రాలకే ఉన్నాయని స్పష్టం చేసింది. ఆట ఆడటానికి నైపుణ్యం అవసరమైనప్పటికీ, దానిపై డబ్బుల పందెలు కాస్తే అది జూదం కిందకే వస్తుందని న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఆన్‌లైన్ వ్యసనాల వల్ల యువత అప్పులపాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న సామాజిక పరిస్థితులను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. సమాజ హితం, శాంతిభద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై నిషేధం విధించడం సరైనదేనని న్యాయస్థానం సమర్థించింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. జస్టిస్ జేబీ పార్డీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం నుంచి ఈ చరిత్రాత్మక తీర్పు వెలువడింది

# జూన్ 10న నెహ్రూ రికార్డ్ బ్రేక్

మొదటి తరువాయి

కొనసాగారు. ఇంతకాలం పదిలంగా ఉన్న ఈ రికార్డును మోదీ జూన్ 10న చెరిపేయబోతున్నారు. ఈ నెల 10తో మోదీ ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకుంటారు. మోదీ మొదటిసారిగా మే 26, 2014న ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆయన ప్రధానిగా కొనసాగుతున్నారు. మోదీ ఇంతకుముందు కూడా ప్రధానిగా మరో రికార్డును బద్దలుకొట్టారు. వరుసగా, అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ రికార్డును జూలై 5, 2025న దాటేశారు. ఇందిరాగాంధీ జనవరి 24, 1966న ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టి, వరుసగా 4,077 రోజులపాటు కొనసాగారు. ఆమె మార్చి 24, 1977లో వరకు ప్రధానిగా కొనసాగారు. అలా, ఇందిరా గాంధీ కంటే ఎక్కువ రోజులు వరుసగా ప్రధానిగా మోదీ కొనసాగుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి దేశ జనాభా దాదాపు 34 కోట్లు. కానీ, మోదీ 2014లో పదవి చేపట్టే సమయానికి దేశ జనాభా 131 కోట్లు. ప్రస్తుతం 146 కోట్లు అని అంచనా. ఇన్నేళ్లలో దేశంలో ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీల భాగస్వామ్యం కూడా పెరిగింది. దేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1951--52లో 53 రాజకీయ పార్టీలు పోటీ చేశాయి. 2014 లోక్‌సభ ఎన్నికల సమయానికి దేశంలో 464 పార్టీలు పోటీచేయగా, 2024 ఎన్నికల సమయానికి 744 పార్టీలు పోటీ చేశాయి. దేశ తొలి ఎన్నికల సమయంలో 17 కోట్ల మంది ఓటు వేయగా, 2014 నాటికి దాదాపు 84 కోట్ల మంది ఓటు వేశారు. నెహ్రూ హయాంలో కాంగ్రెస్ ఆధిపత్యమే ఎక్కువగా ఉండేది. అప్పట్లో 489 లోక్‌సభ స్థానాలుంటే అందులో 364 సీట్లు కాంగ్రెస్ దక్కించుకుంది.

# కర్నాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణం

మొదటి తరువాయి

సిద్ధరామయ్యను వేదికపైనే డీకే సత్కరించారు.

జి. పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటుదక్కింది. డీకే శివకుమార్ క్యాబినెట్ మంత్రులు 13 మంది చేత గవర్నర్ గెహ్లోట్ తావర్‌చందర్ గెహ్లోట్ ప్రమాణస్వీకారం చేయించారు. వీరిలో కేజీ జార్జ్, జి.పరమేశ్వర, రామలింగా రెడ్డి,

కృష్ణ బైరే గౌడ, యూటీ ఖాదెర్, ఎంబీ పాటిల్, సతీశ్ జార్కిహోళి, ప్రియాంక ఖర్గే, యతీంద్ర సిద్ధరామ్యయ, లక్ష్మి హెబ్బాల్కర్ ఉన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు వీడీ సతీశన్, ఎ.రేవంత్ రెడ్డి, సుఖ్వీందర్ సింగ్ సుఖు, డీకే శివకుమార్ భార్య ఉషా శివకుమార్, కుమార్తె, పలువురు ఆధ్యాత్మిక నేతలు, విద్యార్థి, పౌరకార్మిక, రైతు ప్రతినిధులు, దళిత నేతలు, కన్నడ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమెరికాలో త్రివర్ణ పతాకానికి అవమానం



న్యూయార్క్,

అమెరికాలో భారత జాతీయ జెండాకు అవమానం జరిగింది. టెక్సాస్‌లోని ఫ్రిస్కో సిటీ హాల్ బయట క్లేటన్ వాకర్ అనే వ్యక్తి నోట్లో సిగరెట్ ఉంచుకుని.. భారత జెండాను చింపేస్తూ బూతులు మాట్లాడాడు. పక్కనే ఉన్న కొందరు అమెరికన్లు చప్పట్లు కొడుతూ భారత వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ ఘటన ఎప్పుడు జరిగిందో తెలియరాలేదు. కాగా ఫ్రిస్కో సిటీలో ఇండియన్ల జనాభా పెరిగిపోతున్నదని.. వాళ్లే ఆక్రమించేసుకుంటున్నారంటూ అక్కడ వ్యతిరేకిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

## పెరిగిన భూముల ధరలు

మొదటి తరువాయి



అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ప్రాంతాల వారీగా భూముల మార్కెట్ పరిస్థితులు, రిజిస్ట్రేషన్ల సంఖ్య, బహిరంగ మార్కెట్ ధరలు, ప్రభుత్వ విలువల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సమగ్రంగా పరిశీలించి శాస్త్రీయ పద్ధతిలో కొత్త విలువలను నిర్ణయించామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి సమగ్ర కసరత్తు లేకుండా, అశాస్త్రీయ పద్ధతుల్లో 2021-22లో కేవలం ఆరు నెలల వ్యవధిలోనే రెండు సార్లు భూముల ధరలను పెంచడంతో పాటు రిజిస్ట్రేషన్ చార్జీలను ఆరు శాతం నుంచి 7.5 శాతానికి పెంచిందని తెలిపారు.

# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**-తెల్లాపూర్‌లో అనాథ పిల్లలకు టిఫిన్ బాక్సులు, దుస్తుల పంపిణీ**





సామాజిక తెలంగాణ పటాన్ చెరు ప్రతినిధి
పటాన్‌చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ లో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలను తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలితా సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనాథ పిల్లలకు టిఫిన్ బాక్సులు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లలితా సోమిరెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం తెల్లాపూర్‌లో పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. అనాథ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ తమను పోషిస్తూ విద్యాబుద్ధులు నేర్పిస్తున్న వారినే తల్లిదండ్రులుగా, దేవుళ్లుగా భావించాలని సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యనే గొప్ప ఆయుధమని, దానిని సద్వినియోగం చేసుకోవాలని పిల్లలకు సూచించారు. అలాగే ప్రభాకర్ యాదవ్, సోమిరెడ్డి కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ పిల్లలకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, వచ్చే ఎన్నికల్లో హరీష్ రావుకు జన్మదిన కానుకగా బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని, కొత్త నాయకులకు కూడా అవకాశాలు కల్పిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని లలితా సోమిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పిల్లలు పాల్గొన్నారు.

# చిన్నారుల నృత్య ప్రదర్శనలను తిలకించి అభినందించిన - మంత్రి జూపల్లి కృష్ణారావు,ఉన్నతాధికారులు

**-రచయిత,ఉపాధ్యాయుడు తిరుమల నాగేంద్ర ను ప్రత్యేకంగా అభినంధించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**



మహబూబ్ నగర్ జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) జూన్ 03 :
"మన పాఠశాల" అనే గేయ రచయిత తిరుమల నాగేంద్ర కుమార్,రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎమ్.ఎన్. విజయకుమార్ గారి సహాయ సహకారాలతో తర్వాత గాయకుని ద్వారా పాడిన పాటను గత రెండు రోజులుగా వల్లూరు పాఠశాల ప్రాంగణంలో నృత్య శిక్షకుని సహకారాలతో చిన్నారులతో శిక్షణ ఇప్పించేందుకు శ్రమించిన గాయకుడు రచయిత నృత్య శిక్షకుని ద్వారా, ఇటీవల జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సిడి ఆవిష్కరణ సందర్భంగా ప్రశంసించారు .అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో వల్లూరు పాఠశాల చిన్నారుల నృత్యం,స్థానిక మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు అభినందించారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు చిన్నారులను గేయ రచయిత తిరుమల నాగేంద్ర కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య కార్పొరేట్ మించి సౌకర్యాలు ఉన్నందున తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు ఆ దిశగా ఆలోచించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులంతా అత్యుత్తమ ప్రతిభ గలవారని కావున ఆ దిశగా ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే బాలు నాయక్




దేవరకొండ/ సామాజిక తెలంగాణ / జూన్ 3,
దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో ఉచిత కంటి శంకర నేత్రాలయ ఎమ్ వీ ఆర్ ఫౌండేషన్ మునుకుంట్ల వెంకటరెడ్డి విద్యావతి, మునుకుంట్ల తిరుమల్ రెడ్డి తో కలిసి వైద్య శిబీరాన్ని ఎమ్మెల్యే బాలునాయక్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడారు. దేవరకొండ మండలం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారన్నారు. శిబిరంలో భాగంగా కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సైతం 10 రోజులపాటు నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవ అందుబాటులోకి తీసుకురావడం ఇలాంటి సేవా కార్యక్రమాలు చాలా కీలక పాత్ర పోషిస్తాయని వారన్నారు. వృద్ధులు కంటి సమస్యలతో బాధపడుతున్న వారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ప్రజల ఆరోగ్యం కోసం సేవా కార్యక్రమాలు ఎమ్వీ ఆర్ ఫౌండేషన్ మునుకుంట్ల తిరుమల్ రెడ్డి వెంకటరెడ్డి విద్యావతి లు పేద ప్రజల కోసం నిర్వహించడం ఎంతో సంతోషమైన విషయమని ఇలాంటి కార్యక్రమాలు ఈ ఫౌండేషన్ ద్వారా ఇంకా ముందుకు తీసుకెళ్లాలని ఆయన వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్త అమిత్ రెడ్డి పల్ల నర్సింహారెడ్డి కొండబీమనపల్లి సర్పంచ్ శ్రీనివాస్ శ్రీధర్ రెడ్డి జాను యాదవ్ దేవేందర్ నాయక్ దేవరకొండ ఆర్డీఓ, తాసిల్దార్ ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐజ పట్టణంలో జోరందుకున్న అక్రమ ఎర్ర మట్టి మట్టి మాఫియా

**-మెయిన్ రోడ్డు మీద నే కాదు గల్లీలో కూడా చేక్కర్లు కొడుతున్న అక్రమ మట్టి టిప్పర్లు**

**-అక్రమ మట్టి టిప్పర్లు అర్ధరాత్రి గల్లీలోకి రావడం వల్ల ధ్వంసమైన కల్వర్టు**





సామాజిక తెలంగాణ పత్రిక జూన్ 03
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని జోరు అందుకున్న ఎర్ర మట్టి మాఫియా పై అధికారుల కను సైకల్లో నడుస్తున్న అక్రమ మట్టి దందా ఈ మట్టి మాఫియా మెయిన్ రోడ్డు మీద కాదు గల్లీలో కూడా జోరు అందుకున్నది. మంగళవారం అర్ధరాత్రి ఐజ ఎస్సీ కాలనీ 4 వ వార్డు గల్లీలో ఎర్రమట్టి లోడుతో ఉన్నటువంటి భారీ వాహనం ( టిప్పర్) గల్లి లోకి రావడం వల్ల ధ్వంసమైన కల్వర్టు పలుచోట్ల కరెంటు స్తంభాలు ధ్వంసం .రాత్రి సమయం కావడంతో తప్పిన పెను ప్రమాదం నిలిచిపోయిన రెండు ఏరియా ల మధ్య రాకపోకలు టిప్పర్ను ఆపి ఆందోళన చేపట్టిన కాలనీవాసులు అర్ధరాత్రి సమాచారం అందుకున్న ఐజ ఎస్సై ఘటన స్థలానికి చేరుకుని కల్వర్టు దంసానికి కారణమైన వాహనం పై కేసు చేసి కల్వర్టును నిర్మాణం చేయించే చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. అయిజ ఎస్ఐ గారి హామీతో కాలనీవాసులు వాహనాన్ని వదిలేశారు. ఇలాంటి పర్మిషన్ లేని వాహనాలు మెయిన్ రోడ్ పై ఎన్నో తిరుగుతున్న కూడా పై అధికారులు పట్టించుకోవడం లేకపోవడం వల్ల పట్టణ ప్రజలు ఎవరికి చెప్పాలో కూడా తెలియని పరిస్థితి అధికారుల అండ దండలతో నడుస్తున్న ఈ మట్టి మాఫియాను ఆపే అధికారే లేకపోవడం ఐజ పట్టణ ప్రజల దురదృష్టకరం. ఈ మట్టి మాఫియా వల్ల ఇంకెన్ని ప్రమాదాలు చూడాల్సి వస్తుందోనని పట్టణ ప్రజలు భయభ్రాంతులవుతున్నారు.

# టియుడబ్ల్యూ జె ఐజేయు నూతన కార్యవర్గం ఎన్నిక


**-జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం**



నాగార్జునసాగర్,జూన్ 3 సామాజిక తెలంగాణ
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాగార్జునసాగర్ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం నకరికల్ లో నిర్వహించిన జిల్లా మహాసభల సందర్భంగా జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ జరిగింది,నాగార్జున సాగర్ పట్టణ గౌరవ అధ్యక్షులుగాశ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డిలు,అధ్యక్షులుగా పాకాలనర్సింహ ,ప్రధానకార్యదర్శి, టి. కె .ప్రకాష్ ,కోశాధికారిభూపతి రవీందర్,ఉపాధ్యక్షులుగా కోడా అప్పారావు, యాళ్ల విజయ్,సహాయ కార్యదర్శులుగా యెబు రాజు,శివరాంప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన జిల్లా నాయకత్వానికి,తోటి జర్నలిస్ట్ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాగార్జునసాగర్ పరిధిలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటూ కమిటీని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# ఘోరమైన ప్రమాదం







సామాజిక తెలంగాణ జూన్ 3 ఎస్ 10 డివిజన్ ప్రతినిధి
సిరం దాసు వెంకటేశ్వర్లు
దేవరకొండ జిల్లా నల్గొండ
ఒక వ్యక్తి, 136 గొర్రెలు మృతి ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ డిండి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో జరిగిన విషాదకర ఘటనలో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రానికి చెందిన "గొర్ల కాపరి ఎల్లయ్యతో పాటు 136 గొర్రెలు మృతి" చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ఈరోజు తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , గొర్రెలు మరియు మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత–తిరుపతయ్య , కార్పొరేషన్ డైరెక్టర్ క్యామ మల్లేష్ ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా బాధితుల స్వస్థల ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తదుపరి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుడు ఎల్లయ్య మృతదేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ సహాయంగా యాదవ సంఘం తరపున రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గొర్ల కాపరులు తమ జీవనాధారమైన గొర్రెలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, తద్వారా ఇలాంటి అనుకోని ఘటనలు జరిగినప్పుడు ఆర్థిక భద్రత లభిస్తుందని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణపై ఆంధ్రప్రదేశ్ నాయకుల ఆధిపత్యం సహించం లేబర్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ఎం. దశరథ్ నాయక్



బషీర్ బాగ్, జూన్ 03 (సామాజిక తెలంగాణ) :
తెలంగాణ రాష్ట్రంపై ఆధిపత్యం చెలాయించేందుకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన నాయకులు ప్రయత్నిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని లేబర్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. దశరద్ నాయక్ అన్నారు. తెలంగాణ ప్రజలు సహించబోరని స్పష్టంచేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ వైఖరి తెలంగాణపై దాడిగా భావించాల్సి వస్తుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయిన తర్వాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చేసారని, భారాస హయాంలో ఒక తల్లి, కాంగ్రెస్ వచ్చిన తర్వాత మరో తల్లి... భాజపా అధికారంలోకి ఇంకో తల్లిని మారుస్తారా అని ప్రశ్నించారు. ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి ప్రజలను ఆదుకోవాలని అన్నారు.

## మన ఊరు మన బడి - సర్పంచ్ ముదాం రవి




**సామాజిక తెలంగాణ సిరిసిల్ల ప్రతినిధి**
సిరికొండ గ్రామంలోని సిరికొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత యూనిఫార్మ్, బుక్స్, నోట్‌బుక్స్, బ్యాగ్స్ మరియు 21 రకాల వస్తువులతో కూడిన కిట్ గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సాధిస్తున్న ప్రగతిని కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్.ఈ.ఓ 1. శ్రీనివాస్ సర్ , సర్పంచ్ ముదాం రవి , ఉపసర్పంచ్ మల్లయ్య, ఉపాధ్యాయులు వి. రవికుమార్, టి. అనిత, ఎన్. చంద్రశేఖర్ రావు, జి. విజయ, జి. అశోక్, ఎమ్. కవిత, పి.ఎస్. హెచ్.ఎమ్ కె. వసంత, ఎన్. భవాని, జి. లక్ష్మి, నుజహత్ బేగం, పి.ఎస్. హెచ్.ఎమ్ యు/ఎమ్ నాజ్నిన్, జూనియర్ అసిస్టెంట్ మణికంఠ, గ్రామ కార్యదర్శి సౌజన్య, సిరికొండ పాలకవర్గ సభ్యులు మరియు అంగన్‌వాడీ టీచర్స్, సి.ఆర్.పి బి. విజయ్ అందరూ కలిసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మాజీ మంత్రి హరీష్ రావు పుట్టిన రోజు వేడుకలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు



**సంగారెడ్డి జిల్లా 3, జూన్ ( సామాజిక తెలంగాణ ).**
సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శివరాన్ని నిర్వహించి సామాజిక సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తదుపరి సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ టీఎన్జీవోఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, చింత సాయినాథ్, కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఇంద్రకరణ్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వికాస్ ,మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ధర్నా

**-సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి హామీతో ధర్నా విరమణ**



**భువనగిరి,జూన్ 3 సామాజిక తెలంగాణ**
భువనగిరి పట్టణంలోని డబుల్,బెడ్ రూమ్ లబ్ధిదా రులు,అందరు కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని పట్టాలు,ఇచ్చి చాలా రోజులు అవుతుందని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా కలెక్టర్,ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి లబ్ధిదారులతో మాట్లాడి డబల్ బెడ్ రూం ఇండ్లలో మిగులు పనులు,ఏవైతే ఉన్నాయో కాంట్రాక్టర్ పిలిచి వెంటనే, 2నెలల్లో,పూర్తి చేయించి లబ్ధి దారులకు అందజే స్తామని హామీ, ఇవ్వడం తో ధర్నా విరమింప చేసి లబ్ధిదారులు సంతోషం గా వెళ్లిపోయారు. ఈ కార్యక్రమం లో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయవాదం ఉగ్రవాదం కంటే ప్రమాదం అంటావా

**- ఎవరిదిరా ప్రాంతీయవాదం**
**- మాది ముమ్మాటికి జాతీయవాదం.**
**-తెలంగాణ రాష్ట్రం ఆషామాషీగా రాలేదు**
**-.మా బిడ్డల ఆత్మబలిదానాల త్యాగఫలం.**
**-తెలంగాణ ప్రజల మనోభావాల్ని చులకన చేస్తే బిడ్డా నాలుకలు తెగ్గోస్తాం.**
**- సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**



**మాజీ మంత్రివర్యులు. సామాజిక తెలంగాణ జూన్ 3 వనపర్తి మండలం న్యూస్ ప్రతినిధి**
నలిగిపోయి,నష్టపోయి,సహనం నశించి పోరాడి సాధించుకున్న రాష్ట్ర ప్రజల మనోభావాలను కించపరుస్తూ ప్రాంతీయ వాదం ఉగ్రవాదం కంటే ప్రమాదం అంటావా తస్మాత్ జాగ్రత్త అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గర్జించారు. దేవరకద్ర నియోజకవర్గ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం ఇంచార్జ్ ఆలా.వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఇట్టి సమావేశములో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్వేగభరితంగా ప్రసంగించారు. పొట్టిశ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధనకోసం ఆత్మార్పణ చేసుకోవడం ప్రాతీయవాదం అయితే మీరే నిజమైన ఉగ్రవాదులు అని ఘాటుగా విమర్శించారు. యూనియన్ ఇండియా సర్వస్వతంత్ర రాజ్యం మా తెలంగాణ అని మీ స్వార్థం కోసం మమ్మల్ని ఉమ్మడి రాష్టములో కలుపుకొని మా సంస్కృతి,సాంప్రదాయాలకు,మా జీవన విధానాన్నకి భంగం కలిగించి అభివృద్ధిలో వివక్షత చూపడం వల్ల సుదీర్ఘ పోరాటంతో మా బిడ్డల ఆత్మ బలిదానాలతో రాష్ట్రం సాధించుకున్నామని అటువంటి మమ్మల్ని అవమానిస్తే బిడ్డా నాలుకలు తెగ్గోస్తాం అని




హెచ్చరించారు కె.సి.ఆర్ సుపరిపాలన దేశానికే ఆదర్శం. కె.సి.ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశ ప్రధానే అనుసరించడం అంటే ఆది మన నాయకుణ్ణి సమర్థత అని కొనియాడారు. రైతు భరోసా, రైతు బీమా,రైతు రుణ మాఫీ,కె.సి.ఆర్ కిట్టు, కంటి వెలుగు సాగునీటి ప్రాజెక్టులవనిర్మాణం చరిత్రలో ఒక చరిత్రాత్మక విజయాలు అని నిరంజన్ రెడ్డి అన్నారు. హర్రాజు పాటలంటే అధ్వానంగా కాంగ్రెస్ హామీలు రెండేండ్లలోనే ప్రజల తిరస్కారానికి గురైన రేవంత్. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్ పార్టీ 420హామీలు,6 గ్యారెంటీలు, 11డిక్లరేషన్లు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని 4సార్లు రైతు బంధు ఎగ్గొట్టిందని,తులం బంగారం నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, మహిళలకు 2500,నిరుద్యోగ భృతి ,విద్యార్థినులకు స్కూటీలు,విద్యా బరోసా ఎగ్గొట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఉసురు పోసుకుందని తగిన సమయములో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. సభ్యత్వ నమోదు యజ్ఞంలా సాగించాలి. బి.ఆర్.ఎస్ పార్టీ సామాజిక ,ఆర్థిక అభివృద్ధి శరవేగంతో కొనసాగించిందని ప్రజల పక్షాన నిలిచే బి.ఆర్.ఎస్ పార్టీ పదికాలలు సేవా చేయాలంటే సంస్థాగత నిర్మాణం పటిష్టంగా ఉండాలని కాబట్టి సభ్యత్వ నమోదు పారదర్శకంగా ఉండాలని నిరంజన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమములో మాజీ హోమ్ మినిస్టర్ మహమూద్ పాషా,గారు రాష్ట్ర కార్యదర్శి మెట్టు.శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పల్లె రవిలి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పచ్చని చెట్టుకు గొడ్డలి వేటు పర్యావరణానికి తీరని చేటు

**-గొల్లగూడెంలో అడ్డగోలుగా చెట్ల నరికివేత**
**- చోద్యం చూస్తున్న అధికారులు**



**తల్లాడ జూన్ 3, సామాజిక తెలంగాణ న్యూస్...**
13 ఏళ్ల నాటి చెట్లు కూల్చివేత.సెక్రెటరీపై విచారణకు ఫిర్యాదు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టినహరితహారంలో భాగంగా మొక్కలు నాటాలనిపిలుపునిస్తుండగా,తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో మాత్రం అందుకు భిన్నంగా 13 ఏళ్ల క్రితం నాటి పచ్చని చెట్లకు గొడ్డలి వేటు పడింది.మండల అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సారధ్యంలో 13 సంవత్సరాల కిందట రోడ్ల పక్కన చెట్లు నాటారు.ఎంతో ప్రయాసపడి గ్రామ ప్రజలు వాటిని పెంచి పెద్ద చేశారు. గ్రామస్తులు చెట్ల నీడన సేద తీరడం,పెద్దలు కూర్చుని మాట్లాడుకోవడం, చక్కటి ప్రశాంత వాతావరణంలో గాలి పీల్చుకోవడం జరుగుతోంది. కానీ సుమారు 10 రోజుల కిందట గ్రామంలో కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ జిల్లెల కవిత పెద్ద పెద్ద చెట్లను నరికివేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కనీసం గ్రామ ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, సంప్రదించకుండానే చెట్లను నరికివేశారని వాపోతున్నారు. ప్రభుత్వం చెట్లు



నాటాలి,పెంచాలి అని చెబుతుంటే అధికారులే చెట్లు నరకడం ఏంటి? అది మాటలకే పరిమితమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ప్రశ్నించగా అధికారులు చేతులుదులుపుకున్నారని, కనీసం మండల అధికారికి కూడా సమాచారం ఇవ్వలేదని గ్రామస్తులు తెలిపారు. చెట్లను నరికిన వారిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ రేంజర్ ఉమా, ఎంపీడీవో శ్రీధర్ రాజుకు గ్రామస్తులు దరఖాస్తు ఇచ్చారు. వైరా మార్కెట్ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి,కోడూరు రాము,5వ వార్డు సభ్యులు టీ.వెంకటి, వెంకట కృష్ణారావు, డైరెక్టర్ ఐ.వెంకటేశ్వర్లు 2వ వార్డు సభ్యులు, అచ్చయ్య,1వ వార్డు సభ్యురాలు రాజేశ్వరి తదితరులు కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు.

# మందకృష్ణ మాదిగ స్ఫూర్తితో చెన్నూరులో ఎమ్మార్పీఎస్ సమరశంఖం

**-'గో టు విలేజ్'తో మాదిగ పల్లెల్లో నూతన చైతన్యం.**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 3, (సామాజిక తెలంగాణ),:**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చెన్నూరు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నియోజకవర్గ స్థాయి సదస్సు బుధవారం ఉత్సాహంగా జరిగింది.ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జలంపల్లి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ సమన్వయ బాధ్యతలు నిర్వర్తించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి మాదిగ పల్లెలో




పండుగలా నిర్వహించాలని, ఆ రోజు ఊరూరా నూతన జెండా గద్దెలను ప్రారంభించాలని ఆయన పిలుపునిచ్చారు. యువతలో సామాజిక చైతన్యం రగిలించేందుకే 'గో టు విలేజ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, చెన్నూరు నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి మందకృష్ణ మాదిగ గారి ఆశయ సాధనకు కృషి చేయాలని నాయకులకు , కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సులో జీడి సారంగ మాదిగ, చెన్నూర్ శ్రీనివాస్ మాదిగ, చిప్పకుర్తి సతీష్ మాదిగ, ఇరుగురాళ్ల మల్లేష్ మాదిగ, గాలిపెల్లి సత్యనారాయణ మాదిగ, వేల్పుల సతీష్ మాదిగ, తోకల మహేష్ మాదిగ, రాజు మాదిగ, శివ మాదిగ, మధు మాదిగ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# పేదలకు మనం చేసే సేవలు చిరకాలం గుర్తుండిపోతాయి మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని



**జూన్ 3 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)**
మన సంపాదనలో కొంత సమాజ సేవకు, పేదల ఆకలి తీర్చడానికి ఖర్చు చేసినప్పుడు కలిగే ఆత్మ సంతృప్తికి మించినది మరొకటి లేదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. అన్నారు. సనత్ నగర్ లోని బి కె గూడ పార్క్ వద్ద శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి 20 వ తేదీన ప్రారంభమైన మధ్యాహ్న ఉచిత అన్నదాన కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జననం, మరణం సహజమని, సమాజంలోని పేదలకు మనం చేసే సేవ మాత్రం చిరకాలం ఉండిపోతాయనే ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. రిటైర్డ్ ×=ూ అధికారి, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు పార్థసారధి ఆధ్వర్యంలోని శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ ప్రతి సంవత్సరం వేసవి కాలంలో సుమారు రెండున్నర నెలల పాటు వేలాదిమంది ఆకలి తీరుస్తున్నారని అభినందించారు. తమ వయసును సైతం లెక్కపెట్టకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి దేశంలో లక్షలాది మంది ఆకలి తో అలమటిస్తున్నారని పేర్కొన్నారు. ఆకలితో అలమటిస్తున్న పేదల ఆకలిని తీర్చే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పంపిణీ చేసేందుకు 160 నోట్ బుక్స్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ట్రస్ట్ చైర్మన్ పార్థసారధి అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు రామమూర్తి, సత్యనారాయణ, కృష్ణారెడ్డి, విఠల్ రెడ్డి, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే, సభ్యులు సహదేవ్ గౌడ్, శంకర్, ప్రసాద్, విజయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గినేని రావమ్మకు ఘన నివాళులు

**- శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర.**





**తల్లాడ జూన్ 3, సామాజిక తెలంగాణ న్యూస్ ..**
అన్నారుగూడెం గ్రామానికి చెందిన దుగ్గినేని రావమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె దశదిన కార్యక్రమం వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని రాఘవమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహనరెడ్డి, మండల కార్యదర్శి దుగ్గీదేవర వెంకటలాల్, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, బిఆర్ఎస్ మండల నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, గోపాలపేట ఉప సర్పంచ్ శనక్కాయల సత్యనారాయణ, బాలపేట మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, నాయకులు మారెళ్ళ దేవేందర్,కొమ్మినేని శ్రీనివాసరావు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నరసింహారావు, నంద్యాల పుల్లయ్య, ఇస్నపల్లి శ్రీను,బడ్డీ వెంకటేశ్వర్లు,పులి వెంకి,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

**-జైపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జీలుగ విత్తనాలు అందుబాటులో**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 3, (సామాజిక తెలంగాణ):**
నేల సారాన్ని పెంచే పచ్చిరొట్ట పంటలను ప్రోత్సహించేందుకు జైపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జీలుగ విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు గుండు తిరుపతి పాల్గొన్నారు. విత్తనాలు అవసరమైన రైతు సోదరులు ముందుగా తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు నకలుతో క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి అనుమతి పత్రం పొందాలని సూచించారు. అనంతరం ఆ పత్రంతో సంబంధిత సహకార సంఘాన్ని సంప్రదించి విత్తనాలను తీసుకోవచ్చని వివరించారు. 30 కిలోల జీలుగ విత్తనాల బస్తా ధరను రూ. 2,453.50గా నిర్ణయించినట్లు తెలిపారు. జీలుగను పచ్చిరొట్టగా భూమిలో కలియదున్నితే నేలలో సేంద్రియ పదార్థం పెరిగి, భూసారం వృద్ధి చెందుతుందని, దీనివల్ల ప్రధాన పంటల దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు. విత్తనాలు పరిమితంగా ఉన్నందున అవసరమైన రైతులు వెంటనే తమ క్లస్టర్ ఏఈఓను సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ కోరింది.

## ఎస్టీపీపీలో ఏజీఎం (ఈ&ఎం) గా బాధ్యతలు చేపట్టిన వి.వి. సుధాకర్ రెడ్డి

**-పూలమొక్క శాలువాతో సత్కరించిన జీఎం మదన్‌మోహన్.**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 3, (సామాజిక తెలంగాణ),:**
ఇటీవల సింగరేణి ఈఎం అధికారుల బదిలీలలో భాగంగా రామగుండం-3 ఏరియా ఇంజనీర్‌గా విధులు నిర్వహించి జైపూర్ ఎస్టీపీపీ కి బదిలీపై వచ్చిన ఏజీఎం (ఈ&ఎం) వి.వి. సుధాకర్ రెడ్డి మంగళవారం జీఎం కార్యాలయంలో ఏజీఎం (ఈ&ఎం)గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జీఎం (పిసిఎస్ & ఓ అండ్ ఎం) ఎం. మదన్‌మోహన్ , ఏజీఎం (పిసిఎస్) సూర్యనారాయణ రాజు కలిసి నూతన ఏజీఎంకు పూలమొక్కను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ విభాగాల అధికారులు, జీఎం కార్యాలయ ఉద్యోగులు సుధాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిజీఎం (యాష్) స్వామి రాజు , డిజీఎం (ఎఫ్‌జిడి) మహేందర్, ఎస్ఓ టు ఈడి వెంకటయ్య , ఎస్ఈ (సివిల్) బి. రాము , ఎస్ఈ (సేఫ్టీ) పులి సురేష్ , ఈఈ (ఈ&ఎం) విష్ణు వర్ధన్ రెడ్డి , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ , సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అనంత రత్నాకర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని నూతన ఏజీఎంకు అభినందనలు తెలిపారు.

## ప్రతి గ్రామ పంచాయితీలో ప్రత్యేక గ్రామసభలు

**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**
వర్షాకాల సన్నద్ధత,మహిళా భద్రతపై అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశం. ఇబ్రహీంపట్నం:మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఈనెల 4,6,8 మరియు 10 తేదీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశించారు. సోమవారం అన్ని మండలాల. ఎంపీడీవోలు,ఎంపీవోలు మరియు పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా రాబోయే వర్షాకాలం దృష్ట్యా చేపట్టాల్సిన సన్నద్ధత చర్యలు,ఎస్‌డబ్ల్యూఎం (రాజౌవీ) నియమాలు-2026 అమలు,వ్యవసాయ పనులు,మహిళల భద్రత మరియు 'ప్రాణాలతో గమ్యం చేరడం' వంటి సామాజిక అంశాలపై ప్రజలకు గ్రామసభల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ అజెండా అంశాలన్నీ ప్రజల్లోకి వెళ్లేలా పకడ్బందీగా గ్రామసభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సిహెచ్. గణేష్,ఎంపీవో ఏవీకే రామకృష్ణ రాజు మరియు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే(ఐజేయు) నూతన కార్యవర్గ కమిటీ నియామకం






**మాడుగులపల్లి//నల్గొండ//జూన్ 3:(సామాజిక తెలంగాణ):**
మాడుగులపల్లి మండలం జర్నలిజం రంగంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. నకిరేకల్ పట్టణంలోని వినాయక బ్యాంక్వెట్ హాలులో జరిగిన టీయూడబ్ల్యూజే - ఐజేయు జిల్లా మహాసభలో మాడుగులపల్లి మండలం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర అధ్యక్షుడు వీరహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ సమక్షంలో జిల్లా ఎన్నికల జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రకటించారు టీయూడబ్ల్యూజే (ఐజేయు)నూతన సారథులను అధికారికంగా ప్రకటించారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు మాడుగుల పల్లి అధ్యక్షుడు షేక్ రసూల్. ప్రధాన కార్యదర్శిగా దర్శనం రాంబాబు,? ఉపఅధ్యక్షులు పి నాగరాజు, పి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సైదులు, సురేందర్, సహాయ కార్యదర్శి రవి, రాజు, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎస్కే రసూ ల్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఐజేయు సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, క్షేత్రస్థాయిలో విలేకరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై నిరంతరం పోరాడతామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, కాలాతీతమవుతున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని, యూనియన్ అండదండలతో ప్రతి జర్నలిస్టుకు భరోసా కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, సంఘం నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 100 మంది వివిధ పార్టీల కార్యకర్తలు ఎన్సీపీ పార్టీలో చేరిక



**సామాజిక తెలంగాణ జూన్ 3 మణుగూరు**
తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ జిల్లా అధ్యక్షులు ఊకే వెంకన్న ఆధ్వర్యంలో మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలకు చెందిన సుమారు 100 మంది వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు ఎన్సీపీ పార్టీ -ఎన్డీఏ మహాకూటమిలో చేరారు. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ - ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలకు స్వాగతం పలికి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఊకే వెంకన్న, పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ కారం చంద్రయ్య, అశ్వాపురం మండల మహిళా అధ్యక్షురాలు ఊకే చిట్టెమ్మ, పుష్పాని సుజాత, బూర్గంపాడు మండల అధ్యక్షులు రాజు మరియు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న నాయకులను మద్దిశెట్టి సామేలు ప్రత్యేకంగా అభినందించారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

## మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని తన నివాసంలో కలిసిన బిజెపి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు త్రివేణి



**జూన్ 3 మూసాపేట్ (సామాజిక తెలంగాణ)**
మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని తన నివాసంలో బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు శ్రీ సిరిపురం తేజేశ్వరరావు, త్రివేణి, బీజేపీ మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షులు పిట్ల మనోహర్ ,బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీ కిషోర్ కుమార్ పోలాకి , మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, మొక్కను అందజేసి సన్మానించారు.
ఈ సందర్భంగా శ్రీ ఈటెల రాజేందర్ శ్రీకాకుళం జిల్లాలో భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై పార్టీ చేపడుతున్న కార్యక్రమాల గురించి జిల్లా అధ్యక్షులు శ్రీ సిరిపురం తేజేశ్వరరావు త్రివేణిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సిరిపురం తేజేశ్వరరావు త్రివేణి మాట్లాడుతూ, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో శ్రీకాకుళం జిల్లా మరియు ఉత్తరాంధ్ర ప్రాంతాలకు చెందిన వేలాది మంది ప్రజలు కూలి పనులు, ఉపాధి అవకాశాల కోసం నివసిస్తున్నారని తెలిపారు. వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలవాలని ఈటెల రాజేందర్ ని కోరారు. దీనికి స్పందించిన ఈటెల రాజేందర్ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**గోపాలపేట సామాజిక తెలంగాణ జూన్ (3):** గోపాల్ పేట్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుండ్రాతి రాజేష్ గౌడ్ తల్లి పద్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకుని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బాధితుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన పసుపుల పెద్ద వెంకన్న తల్లి నాగమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెబుతూ ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలరాజ్, కో-ఆప్షన్ సభ్యులు మతిన్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్,శరత్ బాబు, మన్యం నాయక్, గాజుల శీను, వల్లెపు మూర్తి,వెంకటేష్ ఎరుకలి శివ, వెంకటేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**-పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి**



**సామాజిక తెలంగాణ పటాన్ చెరు ప్రతినిధి** పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, శాసనసభ ఉపనేత తన్నీరు హరీష్ రావు జన్మదినోత్సవ వేడుకలను వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హరీష్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా, మాజీ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో హరీష్ రావు కీలక పాత్ర పోషించారని నాయకులు కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న హరీష్ రావు కి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, పరమేష్ యాదవ్, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ డీఈవో యాదయ్యను సన్మానించిన టీఎన్జీవోస్ నేత రాజ్ కుమార్



**బషీర్ బాగ్, జూన్ 03 (సామాజిక తెలంగాణ) :** హైదరాబాద్ డీఈవో గా బాధ్యతలు స్వీకరించిన యదయ్య కు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తెలంగాణ సెంట్రల్ ఫోరం ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్, ఆర్గ్ సెక్రటరీ ఫెర్రస్ అహ్మద్ లు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజ్జయిద్, ప్రియ దేవ్ థాకూర్, మోయిన్, అఖీల్ అహ్మద్, ముక్తాదర్ , జి.రాజ్‌కుమార్, రాజేందర్, అర్చన, శ్రీకాంత్, హైమావతి, ఉమా, మధునిక, అన్వర్‌ల శేషిరత్న, అజ్మత్, బాగయలక్ష్మి, శ్రీకాంత్, మధుకర్, లావణ్య, వల్లీ స్వరూప, దర్శన జంబయ్య, లక్ష్మి పతి, గౌసియా, అనిల్ కృష్ణ, అనూప్‌సాగర్ రెహమాన్, సతీష్, సౌజన్య, సుకన్యపరమేష్, దామోదర్, ఐజాజ్, మధు, రవి, రాజు,సాయి, లక్ష్మి, మార్తమ్మ పాల్గొన్నారు.


# చెరువులో తుమ్మ చెట్ల నరికివేతపై వివాదం

**- ప్రశ్నించిన వారిపై దాడి చేశారంటూ సర్పంచ్‌పై ఆరోపణలు**

**- ఫోన్లు లాక్కొని బెదిరింపులు.. పోలీసు ఫిర్యాదులతో వేధింపులంటూ వార్డు సభ్యురాలి ఆవేదన**

**దౌల్తాబాద్ జూన్ 3(సామజిక తెలంగాణ )** దౌల్తాబాద్ మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలో చెరువు భూమిలో తుమ్మ చెట్ల నరికివేత వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గ్రామ సర్పంచ్ తొడంగి సునీత ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులోని తుమ్మ చెట్లను నరికి అక్రమాలకు పాల్పడ్డారని వార్డు సభ్యురాలు జంగం నవనీత ఆరోపించారు. దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చెట్ల నరికివేతపై ప్రశ్నించిన తమపై సర్పంచ్, ఆయన కుటుంబ సభ్యులు దాడికి పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. బుధవారం బాధితులు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలోని ఒక చెరువులో ఆరు తుమ్మ చెట్లను నరికేందుకు మాత్రమే సంబంధిత అధికారుల అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారని, అయితే వేరే చెరువులో సుమారు వందకు పైగా తుమ్మ చెట్లను నరికి తరలించారని ఆరోపించారు. గ్రామ ప్రజల ఆస్తిగా ఉన్న చెరువులో భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. చెట్ల





FORM-13 A (Under Rule 24 of WALTA)
APPLICATION FORM FOR FELLING EXEMPTED TREES

To
The DIVISIONAL FOREST OFFICER,
Siddipet DIVISION.

Date : 31 May 2026

Application No : TFP/72984332/0157574

1. Name of the Applicant / Firm / Company : Gram Panchayat Muthyampet
2. Father's Name and Complete Postal Address : Gram Panchayat Muthyampet, Muthyampet (V) Doulthabad (M) Siddipet (D)
3. Age in completed years : 0
4. Complete Postal Address of the Applicant : Muthyampet (V) Doulthabad (M) Siddipet (D)
5. Contact Number of Applicant :
   a. Landline No. : 0
   b. Mobile No. : 0
6. Email ID of the Applicant : treefelltree@gmail.com
7. Photo I.D. of Applicant : PAN / Aadhar / Voter ID / Driving License / Passport
8. Address / Location of Premises / Land / Plot where tree felling is proposed
   a. Survey No. / Plot No. / Door No : Village Premises
   b. Classification of the Land : Patta
   c. Grampanchayat / Village / Street : Muthayampet / Muthayampet
   d. Mandal / Municipality / Municipal Corporation : Doultabad
   e. District : Siddipet
   f. Latitude / Longitude : 17.9751020000 / 78.6277700000
   g. Boundry Description
      North : Patta
      South : Patta
      East : Patta
      West : Patta
9. Whether it is Recorded as Forest (Adavi poramboke / Mysoora etc. ) in any government record ? :
10. Category of Premises : Agriculture
11. Area of the Premises : 0.5
12. No. of Trees and Species proposed to be felled:6
13. Age(Approximate) of the tree proposed to be felled:
14. Reason for proposing to fell the tree/trees : Self Consumption
15. Whether enumeration list of trees to be felled in Annexure-II enclosed :YES
16. Whether surveyed sketch map of the land enclosed : YES
17. Whether location map of the land enclosed : YES
18. Whether Certificate of Ownership over Forest Produce issued by Tahsildar attached :
19. Whether tree felling permission fee paid : YES
20. Whether security deposit towards replanting paid : YES

| Sl.No. | Comm Name | Scientific Name | Tree No. | Length | Girth | Volume | Firewood | Pole |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Nalla Tumma, Babul | Acacia nilotica | | 7 | 150 | 0.984 | 5 | 40 |
| 2 | Nalla Tumma, Babul | Acacia nilotica | | 6.8 | 140 | 0.833 | 5 | 30 |
| 3 | Nalla Tumma, Babul | Acacia nilotica | | 6.5 | 135 | 0.74 | 4 | 30 |
| 4 | Nalla Tumma, Babul | Acacia nilotica | | 6.2 | 120 | 0.558 | 4 | 30 |
| 5 | Nalla Tumma, Babul | Acacia nilotica | | 6 | 110 | 0.453 | 4 | 25 |
| 6 | Nalla Tumma, Babul | Acacia nilotica | | 5.8 | 100 | 0.362 | 4 | 30 |

నరికివేతపై గ్రామస్థులు ప్రశ్నించగా, సర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మాట్లాడుకుందాం అంటూ పిలిచి అక్కడ తమపై దాడి చేశారని వార్డు సభ్యురాలు జంగం నవనీత తెలిపారు. ప్రజాప్రతినిధిగా గ్రామ ఆస్తుల పరిరక్షణ గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సింది పోయి దాడులకు దిగడం బాధాకరమన్నారు. అంతేకాకుండా ఘటన సమయంలో తమ సెల్‌ఫోన్లను లాక్కొని వీడియోలు, ఫొటోలు తీయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. సర్పంచ్ భర్తతో కలిసి తమను



బెదిరింపులకు గురిచేస్తున్నారని, గ్రామంలో ఎవరు ప్రశ్నించినా కేసులు పెడతామని హెచ్చరిస్తున్నారని వాపోయారు. ఇక చెట్ల నరికివేతపై అభ్యంతరం వ్యక్తం చేసిన యువకులపైనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులు చేసి ఒత్తిడి తీసుకువస్తున్నారని బాధితులు ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును కాలరాస్తూ తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత ఇరిగేషన్ ,రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి చెట్ల నరికివేతకు సంబంధించిన అనుమతులు, నరికిన చెట్ల సంఖ్య, వాటి తరలింపు వివరాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. అలాగే తమపై జరిగిన దాడి ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు నిర్వహించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగం స్వామి,తొడంగి స్వామి ,తొడంగి రాజు,తొడంగి ఆంజనేయులు ,గడ్డమీది రమేష్, జంగం బాలయ్య ,గడ్డమీది శ్రీకాంత్ పంచం శ్రీను ,జంగం ముత్యం తొడంగి అనిల్ ,ముత్యాల రాజయ్య తదితరులున్నారు.

# ఇల్లందు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

**సామాజిక తెలంగాణ జూన్ 3** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, పురపాలక సంఘ బలోపేతం మరియు మృత ఉద్యోగుల కుటుంబాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మరోసారి ప్రత్యేక చొరవ చూపారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు మరియు రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి నిలి కలిసి ఇల్లందు పట్టణ అభివృద్ధికి అత్యవసరంగా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే గారు బలంగా కోరారు. అలాగే ఇల్లందు పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తూ మరణించిన ఆరుగురు ఉద్యోగుల కుటుంబాల ఆర్థిక, సామాజిక పరిస్థితులను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి, వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు



కల్పించాలని ఎమ్మెల్యే స్పష్టంగా విజ్ఞప్తి చేశారు. ఇల్లందు ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ నిధులు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పురపాలక సేవలు అందించడంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ , మున్సిపల్ వైస్ చైర్మన్ పెండ్యాల రాజు గారు, 20వ వార్డు కౌన్సిలర్ ఎండి జాఫర్ గారు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి పాల్గొన్నారు. ఇల్లందు పట్టణ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు చేస్తున్న నిరంతర కృషి ఫలితంగా త్వరలోనే ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయాలు వెలువడతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

**- నియోజకవర్గ అధ్యక్షులు వడ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి**

**నాగార్జునసాగర్ జూన్ 3 సామాజిక తెలంగాణ** టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్గొండ జిల్లా స్థాయి మహాసభ బుధవారం నకిరేకల్ పట్టణంలో రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరై సంఘ బలోపేతం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

మహాసభలో భాగంగా నూతన జిల్లా కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులుగా వడ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జర్నలిస్టు వర్గాల్లో ఆయనకు ఉన్న విశ్వాసం, సేవా భావానికి ఈ



ఎన్నిక నిదర్శనంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా వడ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గస్థాయి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారి వృత్తి భద్రత, సంక్షేమం, గుర్తింపు, ప్రభుత్వ పరంగా రావలసిన సౌకర్యాల సాధన కోసం సంఘం తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘ బలమని పేర్కొన్న ఆయన, ప్రతి జర్నలిస్టు సమస్యను తన సమస్యగా భావించి స్పందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు యువ జర్నలిస్టులకు ప్రోత్సాహం, వృత్తిపరమైన శిక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో పాటు కార్యవర్గ సభ్యులు, జిల్లా జర్నలిస్టులకు వడ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రూ. 79 లక్షల విలువైన 158 కిలోల ఎండు గంజాయి స్వాధీనం - ఒక నిందితుడి అరెస్ట్

**జూన్ 3 ఎస్ ఆర్ నగర్ (సామాజిక తెలంగాణ)**
హైదరాబాద్ సిటీ కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్ టీమ్), ఎస్.ఆర్. నగర్ పోలీసులతో కలిసి జరిపిన సంయుక్త దాడిలో, నిషేధిత మత్తుపదార్థమైన ఎండు గంజాయిని అక్రమంగా కలిగి ఉన్న ఒక నిందితుడిని విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వివరాలు: పేరు: పనగూడు శివకృష్ణ (వయస్సు: 39 సంవత్సరాలు),తండ్రి పేరు: పి. వాసు,ఉద్యోగం: సి.ఐ.ఎస్.ఎఫ్ (CISF) కానిస్టేబుల్ (12-09-2025 నుండి సస్పెన్షన్‌లో ఉన్నారు).,ప్రస్తుత నివాసం: ఒట్టూర్ గ్రామం, మూంగోడు పోస్ట్, ఇంద్రియం, తోపిల్, త్రివేంద్రం జిల్లా, కేరళ రాష్ట్రం.,స్వస్థలం: ఇంటి నంబర్: ూా-128, జగదంబ సెంటర్, మొతుగూడెం, అల్లూరి సీతారామరాజు (ASR) జిల్లా, ఆంధ్రప్రదేశ్.



**స్వాధీనం చేసుకున్న సొత్తు:**
1. ఎండు గంజాయి: 158 కిలోలు
2. కారు: చేవ్రొలెట్ సెయిల్ (Chevrolet Sail) -- నంబర్: KL64A6092
3. మొబైల్ ఫోన్లు: 3 స్మార్ట్‌ఫోన్లు

(స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ సుమారు రూ. 79,00,000/-)
అరెస్ట్ చేసిన స్థలం: నేచర్ క్యూర్ హాస్పిటల్ పక్క సందు, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్.
అరెస్ట్ చేసిన తేదీ & సమయం: 02-06-2026 రాత్రి 21:20 గంటలకు.

**కేసు వివరాలు (దీతీఅవట ఖీుష్మం):**
నిందితుడైన పనగూడు శివకృష్ణ ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, మొతుగూడెం గ్రామానికి చెందినవాడు. ప్రస్తుతం కేరళలోని త్రివేంద్రం జిల్లాలో నివసిస్తున్నాడు. ఇతను 2009లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (CISF)లో కానిస్టేబుల్‌గా చేరాడు. ఆ తర్వాత డెప్యుటేషన్‌పై నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (NDRF)లో పనిచేశాడు. వివిధ రాష్ట్రాల్లో గంజాయికి ఉన్న భారీ డిమాండ్‌ను గమనించిన నిందితుడు, తనకున్న ఆర్థిక అప్పుల నుండి బయటపడటానికి కమిషన్ ప్రాతిపదికన గంజాయి అక్రమ రవాణా వ్యాపారంలోకి దిగాడు. ఒడిశా రాష్ట్రానికి చెందిన ఒక సాగుదారుడి నుండి భారీ మొత్తంలో గంజాయిని సేకరించి, దానిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల్లోని అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్లకు సరఫరా చేసేవాడు. ఈ అక్రమ రవాణా సమయంలో నిందితుడు తన సి.ఐ.ఎస్.ఎఫ్ (CISF) కానిస్టేబుల్ అధికారిక హోదాను దుర్వినియోగం చేశాడు. పోలీస్ చెక్‌పోస్టుల వద్ద వాహనాలను తనిఖీ చేసినప్పుడల్లా, తన CISF గుర్తింపు కార్డును (ID Card) చూపించి తనిఖీల నుండి తప్పించుకుంటూ పోలీసుల కళ్లు కప్పేవాడు. గత నేర చరిత్ర: గతంలో 2025 సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌డిపిఎస్ (NDPS) యాక్ట్ కింద నమోదైన కేసులో ఇతను అరెస్ట్ అయ్యాడు. ఆ సమయంలో ఖమ్మం జైలులో శిక్ష అనుభవించడమే కాకుండా, విధి నిర్వహణ నుండి సస్పెండ్ చేయబడ్డాడు. అయినప్పటికీ, జైలు నుండి విడుదలైన తర్వాత కూడా తన ప్రవర్తన మార్చుకోకుండా, నిరంతరాయంగా అంతర్రాష్ట్ర ముఠాలకు గంజాయిని సరఫరా చేస్తూ ఈ అక్రమ రవాణా కార్యకలాపాలను కొనసాగిస్తున్నాడు.

**పోలీసుల హెచ్చరిక మరియు విజ్ఞప్తి:**
మత్తుపదార్థాలు సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించాయని, ఇవి యువత కెరీర్‌ను, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ ఆందోళన వ్యక్తం చేసింది. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో లేదా వ్యసనాలకు బానిసలై యువత డ్రగ్స్ ఉచ్చులో పడకూడదని పోలీసులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల ఉద్యోగాలు కోల్పోవడం, మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా క్రిమినల్ రికార్డుల వల్ల భవిష్యత్తు పూర్తిగా అంధకారమవుతుందని పేర్కొన్నారు. నగర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, తమ పరిసరాల్లో మత్తుపదార్థాల విక్రయాలు లేదా ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహిత నగరంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని విజ్ఞప్తి చేశారు.
కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ చ. యదేందర్, సబ్-ఇన్‌స్పెక్టర్ డి. రవిరాజ్ మరియు వారి సిబ్బంది, ఎస్.ఆర్. నగర్ పోలీసులతో కలిసి ఈ విజయవంతమైన దాడిని నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. జారీ చేసిన టీమ్ – గ్లైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఐపిఎస్,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ ,హైదరాబాద్.

# అంగన్‌వాడీ కేంద్ర్రాలను ప్రీ-ప్రైమరీ సెంటర్లుగా మార్చాలి

**-కుందారం సర్పంచ్, సెక్రటరీకి వినతిపత్రం అందజేసిన అంగన్‌వాడీ టీచర్లు.**
**-చిన్నారుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 3,(సామాజిక తెలంగాణ):**
అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ-ప్రైమరీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ బుధవారం కుందారం గ్రామ సర్పంచ్ కే. వినోద, పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్ కు అంగన్‌వాడీ టీచర్లు వినతిపత్రం అందజేశారు. కుందారం అంగన్‌వాడీ టీచర్లు పద్మావతి, అంజలి, ఝాన్సీ రాణి గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి సర్పంచ్, సెక్రటరీలను కలిసి ఈ మేరకు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందాలంటే అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ-ప్రైమరీ స్థాయికి మార్చడం ఎంతో అవసరమని వారు వివరించారు. ప్రస్తుతం 3 నుండి 6 ఏళ్లలోపు పిల్లలకు అంగన్‌వాడీల్లో అందుతున్న విద్యను మరింత బలోపేతం చేసి, ప్రీ-ప్రైమరీ సిలబస్‌ను ప్రవేశపెడితే పిల్లల భవిష్యత్తుకు పునాది పడుతుందని టీచర్లు అభిప్రాయపడ్డారు. తమ వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా స్పందించేలా చూడాలని సర్పంచ్‌ను, సెక్రటరీని వారు కోరారు. వినతిపత్రం స్వీకరించిన సర్పంచ్, సెక్రటరీ సానుకూలంగా స్పందించి, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# 42 వ డివిజన్ అంగన్ వాడి కేంద్రంలో విద్యార్థులకు యూనిఫామ్ లు పంపిణీ

**-ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి కావ్య**




**జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్ అంగన్ వాడి కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగన్వాడి విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలో పంపిణీ కార్యక్రమం రామగుండం సిడిపిఓ అలేఖ్య పటేల్ గారి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 42వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి కావ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ శరన్ హాజరై విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల శారీరక, మానసిక, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అంగన్ వాడి టీచర్ బి. రాధ, ఆయా పి. పద్మ, ఆశ రాజకుమారి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వో వాటర్ ప్లాంట్ మర్మతులు జరిపి ప్రజల మంచి నీళ్ల సమస్య తీర్చిన ఒకటవ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్

**జూన్ సామాజిక తెలంగాణ ఎన్టిపిసి న్యూస్**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటోవ డివిజన్ పికె రామయ్య కాలని లో పోయిన ఏడాది ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు చీూజ జూ= వారి ఆధ్వర్యంలో ఒకటవ డివిజన్ ప్రజలకు ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది ప్లాంట్ మెంట్నన్స్ NTPC CSR అధికారులు గాని RMC అదికారులు గాని ఎవ్వరు పట్టించుకోకపోవడం వలన గత నెల రోజుల నుండి ఆర్వో వాటర్ ప్లాంట్ రిపేర్ కు వచ్చి మంచి నీళ్లు రాక పికె రామయ్య కాలని మరియు ఇందిరమ్మ కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న ఒకటవ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ సొంత డబ్బులతో మంగళవారం రోజున ఆర్వో వాటర్ ప్లాంట్ కు కొత్త పిల్టర్స్ వేసి ట్యాంక్ లు బ్లీచింగ్ పౌడర్ తో క్లిన్ చెప్పించి ప్రజల నీటి సమస్య తీర్చడం జరిగిందని డివిజన్ ప్రజలు తెలిపారు మాకు మంచి నీళ్లు ఇవ్వడం కోసం సొంత డబ్బులతో ఆర్వో ప్లాంట్ ను రిపేర్ చేపించిన ఒకటవ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ కు ఒకటవ డివిజన్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు



# కొదురుపాకలో జోరుగా మట్టి తవ్వకాలు: మితిమీరిన వేగం, అధిక లోడుతో బెంబేలెత్తుతున్న ప్రజలు



**జూన్ సామాజిక తెలంగాణ పెద్దపల్లి న్యూస్**
పెద్దపల్లి జిల్లాలోని కొదురుపాక గ్రామంలో ఇటుక బట్టీల కోసం చెరువులోని మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా అనుమతికి మించిన మట్టిని అధిక లోడుతో లారీలలో తరలించడం కాంట పెట్టకపోవడం చూద్దాం చెక్ పోస్ట్ ఏర్పాటు చేయలేదు ట్రాఫిక్ రూల్ కు విరుద్ధంగా లారీలు నిర్వహించడం జరుగుతుంది దీనిని పర్యవేక్షించాల్సిన మైనింగ్ అధికారులు జాడ కూడా లేకపోవడంతో పరిమితికి మించిన మట్టిని తవ్వి లారీలలో ఇటుక బట్టీలకు తరలించడం జరుగుతుంది. మైనింగ్ జరుగుతున్న ప్రాంతంలో కనీసమైన సేఫ్టీ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు. మట్టి పరిమితికి మించిన లోడుతో వెళ్లడంతో పరిసర ప్రాంతాల గ్రామాలలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్, అధిక వేగంతో ఒక కారణం ఢీకొట్టడం జరిగింది. కారులో ప్రయాణిస్తున్నటువంటి కుటుంబంలో నలుగురు సభ్యులు ఉండగా అందులో ఒక మహిళా గర్భిణీ గా ఉండడం జరిగింది. అదృష్టవశాత్తు వాళ్లకి ప్రాణాపాయం తప్పిపోవడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకొని అధిక లోడును అతివేగన్ని నియంత్రించగలరని గ్రామస్తులు ప్రజలు కోరుకుంటున్నారు.

# 21 వ డివిజన్ కార్పొరేటర్ కందుల సతీష్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని

**-22 వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి శంకర్ అన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు**

**జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
స్థానిక ఎఫ్సిఐ ఎలకలపల్లి గేటు ఆవరణలో 21 వ డివిజన్ కార్పొరేటర్ కందుల సతీష్ జన్మదిన పురస్కరించుకొని 22వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా బర్త్డే వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీరయ్య ఆలయ నిర్మాణానికి గుంట శ్రీశైలం విరాళం



**మందమర్రి జూన్ 03: (సామాజిక తెలంగాణ):**
వారం రోజులుగా నేన్నెల మండలం కొత్తూరు గ్రామంలో జరుగుతున్న శ్రీ బీరయ్య దేవుడు కామరాతి నాగవల్లి ఉత్సవాల్లో బుధవారం కురుమ సంఘం మంచిర్యాల జిల్లా నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీరయ్య దేవుని ఆలయ నిర్మాణం కోసం కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం రూ.10,116 నగదును కులపెద్దలకు అందజేశారు.అనంతరం మాట్లాడుతూ కురుమల ఐక్యతే సమాజాభివృద్ధికి బలమని, జిల్లాలోని కురుమల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో బీరయ్య దేవుని ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ సంప్రదాయాలను భావితరాలకు అందించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోర రంజిత్,ప్రధాన కార్యదర్శి కొంగ మధు,జిల్లా యువత అధ్యక్షుడు, కేటీపీపీ, మున్సిపల్ కౌన్సిలర్ వేనంక శ్రీనివాస్,జిల్లా మహిళా నాయకురాలు అల్లి రాజమణి,అల్లి మల్లేష్,కొంగొండ రాజు, కట్న మల్లేష్, కొంగొండ ప్రశాంత్‌తో,గ్రామ కులపెద్దలు కట్న భీరేష్, కటికల బీరయ్య, బొర్రాల మోహన్ తో పాటు పెద్ద సంఖ్యలో కులస్తులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు అంజద్.



**సంగారెడ్డి జిల్లా 3, జూన్ ( సామాజిక తెలంగాణ ).**
సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంది గ్రామ మైనారిటీ నాయకులు అంజద్ ఎమ్మెల్యే కార్యాలయంలో చింత ప్రభాకర్ కు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ వేడుకలు ముగిశాయి జెండా దింపడం మరిచారు

**- రైతు వేదికలో అధికారుల నిర్లక్ష్యం.**




జూన్ 3(సామాజిక తెలంగాణ ) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక రైతు వేదికలో అధికారుల ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు . ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ఎగురవేసిన జెండా బుధవారం ఉదయం 10 గంటల వరకు అలాగే ఉండటాన్ని స్థానికులు గమనించారు అయితే కార్యక్రమం ముగిసిన అనంతరం జెండాను దింపడం మరిచిపోయిన ఘటన చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమం పూర్తై పలుగంటలు గడిచినా జెండా అదే విధంగా ఎగురుతుండటాన్ని స్థానికులు గమనించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ, అధికారిక వేడుకల్లో జెండా నిర్వహణకు సంబంధించిన నిబంధనలను పాటించాల్సి ఉండగా, ఈ ఘటన అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. అనంతరం సమాచారం అందుకున్న సిబ్బంది జెండాను దించారు.

# చిన్నారి కీర్తనను ఆశీర్వదించిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్

**-కార్యక్రమంలో పాల్గొన్న ఉపసర్పంచ్ కే.వీ**

**-గ్రామంలో వైభవంగా జరిగిన కీర్తన పట్టు వస్త్రాలంకరణ వేడుక..**



తల్లాడ జూన్ 3, సామాజిక తెలంగాణ న్యూస్.. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో తాళ్ల గంగరాజు లూర్తు దంపతుల కుమార్తె చిరంజీవి తాళ్ల కీర్తన కు పట్టు వస్త్రాలంకరణ వేడుక మరియు వారి కుమారుడు తాళ్ల కార్తీక్ కు పంచెల వేడుక కార్యక్రమం బుధవారం వారి స్వగృహంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు ( కె.వి) హాజరై చిన్నారులను అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని. ఉన్నతమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థితిలో నిలవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, తల్లాడ మండల సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పులి వెంకట నరసయ్య, నాయకులు పొన్నం కృష్ణయ్య,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, ఆపతి రామారావు, నున్నా వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మక్తల్ 03 జూన్ (సామాజిక తెలంగాణ) మక్తల్ నియోజకవర్గం లోని లింగంపల్లి గ్రామంలో కంటి శస్త్ర చికిత్స చేసుకున్నవారికి మందులు కళ్లద్దాలు పండ్లుడ బ్రెడ్లు అందజేత మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా డాక్టర్ వాకిటి శ్రీహరన్న సేవాసమితి ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను కంటి సమస్యలు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు అల్కూరి రవికుమార్ తెలిపారు లింగంపల్లి గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో లింగంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల సహకారంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరం లో శస్త్ర చికిత్సలు చేసుకున్న వారిని గ్రామంలో కలిసి జాగ్రత్తలు చెప్పడంతో పాటు మందులు, పండ్లుడ బ్రెడ్లు అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇప్పటికే వందలాది మంది కి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు అందించామని వ్యవస్థాపకులు అల్కూరి రవికుమార్ తెలిపారు. వైద్యః కోసం మంత్రి వాకిటి శ్రీహరి అహర్నిశలు కృషి చేస్తున్నారని, దసరావరకు 150పడకల ఆసుపత్రి ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారని చెప్పారు. మక్తల్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి గారి కి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ రాములు గౌడ్, అంబాదాస్ రావు, గ్రామ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ రియల్ ఓజి మా కేసీఆర్

**-పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఫైర్**




ఆర్మూర్,జూన్ 03 (సామాజిక తెలంగాణ): నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎస్ఐఆర్ సన్నాహక సమావేశంలో బుధవారం ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ గురించి మాట్లాడే ముందు పవన్ కళ్యాణ్ తెలంగాణ చరిత్రను, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి దయాదాక్షిణ్యాలతో వచ్చినది కాదని,వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు,విద్యార్థుల పోరాటాలు,కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితంగా సాధించుకున్న రాష్ట్రం అని స్పష్టం చేశారు. 'తెలంగాణ ముమ్మాటికీ ఈ నేలపై నివసిస్తున్న నాలుగు కోట్ల ప్రజలది. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు. సినిమాల్లో డైలాగులు చెప్పినంత సులభం కాదు తెలంగాణ ఉద్యమం. తెలంగాణ గురించి అవగాహన లేకుండా మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు" అని హెచ్చరించారు.

తెలంగాణ సాధనకు కర్త,కర్మ, క్రియ ఒక్క కేసీఆరేనని, ఉద్యమానికి నాయకత్వం వహించి రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో నడిపించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. "తెలంగాణకు ప్రొడ్యూసర్, డైరెక్టర్,హీరో ఎవరైనా ఉంటే అది ఒక్క కేసీఆరే. తెలంగాణ అనే సినిమాను సృష్టించి భారతదేశ పటంలో గర్వంగా నిలబెట్టిన గాడ్‌ఫాదర్ కేసీఆర్" అని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలని,ఆంధ్ర రాజకీయాల ప్రభావంతో తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఏ వ్యాఖ్యనైనా బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర సాధన కోసం పోరాడని వారు,ఉద్యమ చరిత్రలో భాగం కాని వారు తెలంగాణ గురించి ఉపన్యాసాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం శాశ్వతమని, ఆ స్థానాన్ని ఎవరూ చెరపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా,బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంతు షిండే,మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్,ఇంచార్జ్ రవీందర్ సింగ్,పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిర్ప రాజు ,సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సుజీత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**- పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి**

**- నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



కొల్చారం, జూన్03( సోమాజిక తెలంగాణ):- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు బుధవారం కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ మహమ్మద్ మోహినొద్దీన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యువతా మేలుకో భవిష్యత్తును కాపాడుకో

(సామాజిక తెలంగాణ దినపత్రిక) మిర్యాలగూడ టౌన్ ప్రతినిధి.

ఒక సామాజిక వేత్తగా నా ఆవేదన - మారం శ్రీనివాస్ నేను పదే పదే చెబుతూనే ఉన్నాను... 10 ఏళ్ల పిల్లల్లోనే మార్పు మొదలవుతుంది జాగ్రత్త! అని. కానీ జరుగుతున్నది చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది.

తల్లిదండ్రులారా, మీరేం చేస్తున్నారు చిన్న పిల్లలకు ఏడ్చినప్పుడల్లా ఫోన్ చేతిలో పెడుతున్నారు. గేమ్స్, రీల్స్‌కు బానిసలను చేస్తున్నారు. ఆ పసి మనసులను మీరే చెడగొడుతున్నారు.లి రోడ్డు మీద కనిపించే దృశ్యం చూశారా?లి - పాన్ షాపు, సిగరెట్ డబ్బాల దగ్గర వృద్ధులు ఉండాలి... కానీ 15 ఏళ్ల కుర్రాళ్లు నిలబడి ఉన్నారు. లిక్కర్ షాపుల క్యూలైన్‌లోలి పెద్దవాళ్లు ఉండాలి... కానీ 20 ఏళ్ల యువకులు సీసాలు పట్టుకొని తిరుగుతున్నారు.

ఫలితం ఏంటి

యువతకు 40 - 50 ఏళ్లు వచ్చేసరికే అడ్డమైన వ్యసనాలకు బానిసై... షుగర్, బీపీ, గుండె జబ్బులు, కిడ్నీ ఫెయిల్యూర్, యాక్సిడెంట్లు, అంగవైకల్యంతో రోడ్డున పడుతున్నారు. ఈరోజు రోడ్ల మీద చూడండి... 80% శ్రద్ధాంజలి ఫ్లెక్సీలు



25 నుండి 35 ఏళ్ల యువతవే. ఒక తరం మొత్తం సమాధి అవుతుంది.

ఈ బాధంతా ఎవరు మోయాలి

ఆ తల్లిదండ్రుల కన్నీళ్లు ఎవరు తుడవాలి ఆ భార్యా పిల్లల బతుకు ఎవరు చూడాలి

దీనికి కారణం ఎవరు మీరే చెప్పండి:

1. ఫోన్ అలవాటు చేసిన తల్లిదండ్రులదా
2. విలువలు నేర్పని ఉపాధ్యాయులదా
3. మద్యం ఏరులై పారిస్తున్న ప్రభుత్వాలదా
4. చెడు వ్యసనాల వైపు వెళ్తున్న యువతదా

తప్పు అందరిదీ ఉంది. బాధ్యత అందరూ తీసుకోవాలి.

**నా విన్నపం:**

1. తల్లిదండ్రులారా: పిల్లలకు 16 ఏళ్ల వరకు స్మార్ట్ ఫోన్ ఇవ్వకండి. వాళ్లతో టైం గడపండి.
2. యువతా: నీ జీవితం నీ చేతుల్లోనే ఉంది. కిక్ కోసం కుటుంబాన్ని రోడ్డున పడేయకు.
3. ప్రభుత్వాలారా: స్కూళ్లలో వ్యసనాలపై అవగాహన కార్యక్రమాలు పెట్టండి.

ఒక తరాన్ని కాపాడుకుందాం. ఇది నా ఆవేదన, నా విజ్ఞప్తి.

# ఫిట్‌నెస్ లేని విద్యా సంస్థల బస్సులు రోడ్లపై తిరిగితే సీజ్

**-సంగం వెంకట పుల్లయ్య, మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్, భద్రాచలం యూనిట్ కార్యాలయం**



సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ మణుగూరు, జూన్

.పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలోని పిల్లలు తల్లిదండ్రుల ఆశలు, దేశ భవిష్యత్తు అని, వారి భద్రతను కాపాడాల్సిన బాధ్యత విద్యా సంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, సహాయకులతో పాటు రవాణా శాఖపై కూడా ఉందని భద్రాచలం యూనిట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య పేర్కొన్నారు. విద్యా సంస్థలకు చెందిన ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్లపై నడిపితే చట్టపరమైన చర్యలతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బుధవారం రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో మణుగూరు స్నేహ గార్డెన్స్‌లో మణుగూరు డివిజన్ పరిధిలోని విద్యా సంస్థల యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షులు అరవింద్ కుమార్ అధ్యక్షతన, యాజమాన్యం ప్రతినిధులు,స్కూల్ బస్సు డ్రైవర్లు మరియు సహాయకులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రైవర్ మైండ్‌సెట్ సరిగ్గా ఉంటే అనేక ప్రమాదాలు నివారించవచ్చు ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు కేవలం వాహనం లేదా రోడ్డు పరిస్థితులు మాత్రమే కారణం కాదని, చాలావరకు డ్రైవర్ మైండ్‌సెట్ కూడా ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు.

డ్రైవర్ తన మానసిక స్థితిని సమతుల్యంగా ఉంచుకొని, రోడ్డు పరిస్థితులు, వాతావరణ పరిస్థితులు, వాహనం కండిషన్, ఆరోగ్య పరిస్థితి, వ్యక్తిగత అలవాట్లు మరియు ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సరైన నిర్ణయాలు తీసుకుంటే అనేక రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, నిద్రమత్తులో వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, కోపం, ఆందోళన లేదా ఇతర ఆలోచనలతో వాహనం నడపడం, అతివేగంగా ప్రయాణించడం వంటి అంశాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయని తెలిపారు.



డ్రైవర్ అప్రమత్తత, ఓర్పు, క్రమశిక్షణ మరియు బాధ్యతాయుతమైన నిర్ణయాల ద్వారా తన ప్రాణాలతో పాటు తోటి ప్రయాణికుల విలువైన ప్రాణాలను కూడా కాపాడగలడని పేర్కొన్నారు. విద్యా సంస్థల బస్సులకు ప్రత్యేక నిబంధనలు తప్పనిసరి విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రతి విద్యా సంస్థ బస్సు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. ప్రతి బస్సుకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ ( పి యూ సి) ధృవపత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, స్పీడ్ గవర్నర్, జీపీఎస్, అత్యవసర సంప్రదింపు వివరాలు వంటి భద్రతా సదుపాయాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. స్కూల్ బస్సు డ్రైవర్‌కు కనీసం ఐదు సంవత్సరాల అనుభవంతో కూడిన చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, డ్రైవర్ వయస్సు 60 సంవత్సరాలు మించకూడదని పేర్కొన్నారు.

అలాగే 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల బస్సులను విద్యార్థుల రవాణాకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. విద్యార్థులు బస్సు ఎక్కే, దిగే సమయంలో అటెండెంట్ అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని, విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని సూచించారు. వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించే విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్లపై నడిపితే సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆర్టీసీ - అలైవ్" కార్యక్రమం లక్ష్యం ప్రాణాల రక్షణే రాష్ట్ర ప్రభుత్వం, రవాణా శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఆర్టీసీ -- అలైవ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడమేనని సంగం వెంకట పుల్లయ్య తెలిపారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ఎన్నో ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఉదయం బస్సులో ఎక్కే విద్యార్థి సాయంత్రం క్షేమంగా తన ఇంటికి చేరుకోవడమే అందరి లక్ష్యంగా ఉండాలని, పిల్లల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రతినిధులు ఎమ్ అరవింద్ కుమార్,జి. మధు సూదన్ రెడ్డి,. ఈసబ్ షరీఫ్, ప్రతాప్ రెడ్డి,ఐజాక్ థామోస్,శ్రీనివాస్, చంద్ర మౌళి,సంపత్ రెడ్డి, జానిమియా ఖాన్,రామన్ రెడ్డి,నరేందర్ డ్రైవర్లు, సహాయకులు, రవాణా శాఖ సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల లెక్చరర్ల కెరీర్ సర్వీసులకు (సి. ఏ. ఎస్) జూనియర్ కళాశాలలో పనిచేసిన సేవా కాలం గుర్తింపు ఉత్తర్వులు

నల్లగొండ బ్యూరో, జూన్ 3 (సామాజిక తెలంగాణ)

జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తూ డిగ్రీ కళాశాలలలో పదోన్నతి పొందిన అధ్యాపకులకు, జూనియర్ కళాశాలలో పనిచేసిన సేవాకాలాన్ని 50% వర్తింపజేస్తూ ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 21 ని బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్ రాజారామ్ మాట్లాడుతూ..గతంలో జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసిన 50 శాతాన్ని యు జి సి 1996 పే స్కేల్లలో మాత్రమే లెక్కించారు. ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం యు జి సి 2006, యు జె సి 2016 పే స్కేల్లలో కూడా వర్తింపజేయాలని గత 15 సంవత్సరాలుగా పోరాటం చేస్తుంది. ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎన్ గోపి నాయకత్వంలో చేసిన కృషికి ఫలితంగా బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఇతరులకు అనుగుణంగా జూనియర్ లెక్చరర్ / లైబ్రేరియన్/ ఫిజికల్ డైరెక్టర్ గా జూనియర్ కళాశాలలో పనిచేసిన కాలాన్ని ఐదు




సంవత్సరాలు మినహాయించి మిగిలిన సేవాకాలం 50 శాతాన్ని అధ్యాపకుల కెరీర్ పదోన్నతులకు అనగా అసిస్టెంట్ ప్రొఫెసర్ సీనియర్స్ స్కేలు అసిస్టెంట్ ప్రొఫెసర్ సెలక్షన్ గ్రేడ్ స్కేలు, ప్రొఫెసర్ గా పదోన్నతులు పొందటానికి లెక్కిస్తారు. అదేవిధంగా జీవో 24 ప్రకారం, లెక్చరర్ గా పని చేస్తూ, స్టేట్ స్కేల్ తీసుకున్న అధ్యాపకులకు ఒకవేళ యుజిసి స్కేలు ఐచ్ఛికంగా తీసుకుంటే స్టేట్ స్కేల్లో కొనసాగిన కాలం లో 50 శాతాన్ని కెరీర్ పదోన్నతులకు లెక్కిస్తారు. ఎన్.ఈ.టి /ఎస్.ఈ.టి/పి.హెచ్. డి అర్హత కు ముందు డిగ్రీ లెక్చరర్ సేవా కాలంలో 50 శాతాన్ని యు జి సి స్కేలలో పదోన్నతికి లెక్కిస్తారు. ఇంతటి ఘన విజయాన్ని అధ్యాపకులకు అందించిన తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి కి, అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి కి నల్లగొండ జిల్లా ప్రాథమిక సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గుండెపోటుతో ఏపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మృతి

కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్నలిస్టు చిత్తారి అశోక్ కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు అశోక్ కుమార్ గతంలో సింగరేణి ఉద్యోగిగా పనిచేశారు. కొద్దిరోజుల తర్వాత వీఆర్ఎస్ తీసుకుని బాలానగర్ పారిశ్రామిక వాడలో ఒక చిన్నపాటి పరిశ్రమను నడిపేవారు. పరిశ్రమను మెదక్ జిల్లా కొండాపూర్ పారిశ్రామిక వాడలోకి మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇతరుణంలో మంగళవారం కొండాపూర్ వెళ్లిన ఆయనకు అక్కడే గుండెపోటు వచ్చింది. దీంతో అక్కడి పరిశ్రమ యజమానుల సంఘం నాయకులు



హుటాహుటిన మేడ్చల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందారు. కరీంనగర్ జిల్లాకు చెందిన అశోక్ కుమార్ జర్నలిస్ట్ గాను, అంబేద్కర్ ప్రజాసంఘంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాష్ట్ర ప్రజలకు అనేక సేవలందించారు. ఈ తరుణంలో ఆయన మృతి రాష్ట్రంలోని పీడిత ప్రజలకు తీరని లోటు అని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. ఆయన మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన కుమారుడు దుబాయ్ నుండి వచ్చిన తర్వాత అంత్యక్రియలు గురువారం ఉదయం 10 గంటలకు బోయిన్ పల్లి లో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మండల కమిటీ ఎన్నిక

**-ఉపాధ్యక్షుడిగా తూ డిమోహన్**



నకరేకల్ /శాలిగౌరారం, జూన్ 3, సామాజిక తెలంగాణ,

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (TUWJ-IJU) నకిరేకల్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా బెల్లి సాయి కుమార్, ప్రధాన కార్యదర్శిగా గడగోజు రవీంద్రాచారి. ఉపాధ్యక్షుడిగా మోహన్, కోశాధికారిగా గోపి, కార్యదర్శిగా నరసింహ, సహాయ కార్యదర్శిగా సైదులు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నాగార్జున రెడ్డి, రాజు ,గోవర్ధన్, చందు ఎన్నికయ్యారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి , యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. , జర్నలిస్టుల సంక్షేమం అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డ్స్, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఎన్నిక పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సామాజిక తెలంగాణ న్యూస్ చిన్న శంకరంపేట్ జూన్ 3

శేరిపల్లి, సంకాపూర్ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆదేశాలనుసారంగా లక్ష 1.50 యాభై వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను చిన్న శంకరం పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హలావత్ మోహన్ నాయక్, మాజీ జెడ్పీటిసి పోతరాజు రమణ, సర్పంచ్లు పుల్లారావు, యాదగిరి, సామ్య,మరియు తాళ్ల కృష్ణ గౌడ్, భరత్, నర్సింలు, అక్బర్, కందరి చిన్నబాబు,నర్సింలు వార్డు సభ్యులు శివ్వోల లక్ష్మి, చెప్యాల నవనిత, వెంకటేశం గ్రామస్తులు చాకలి భూమయ్య, శివ్వోల చంద్రం, శ్రీనివాస్, తాళ్ల వెంకట్, మరియు నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు

# ఘనంగా మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



సామాజిక తెలంగాణ న్యూస్ చిన్నశంకరంపేట జూన్ 3


చిన్నశంకరంపేట మండల కేంద్రంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుంకరి కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర హరీష్ రావు పోషించిన చరిత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, చందాపూర్ శ్రీనివాస్, దయానంద్, మాజీ ఎంపిటీసి వెంకటేశం, బాష్పల్లి యాదగిరి, జంగరాయి మాజీ సర్పంచ్ రమావత్ రమేష్,పర్శరామ్, చంద్రం, తీగుల స్వామి, అత్తేల్లి నాగరాజు, బైండ్ల రాజ్ కుమార్, వార్డు సభ్యులు ఆకాష్ గౌడ్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు .

# కేజీబీవీ నుండి ఐఐటి లోకి తొలి విద్యార్థిని

**-లక్ష్యం వైపు తొలి అడుగు.ఉన్నత విద్యకు సీటు సాధించిన అఖిల.**

**-కష్టానికి దక్కిన ప్రతిఫలం.ఉన్నత విద్యలో సరికొత్త శిఖరం..**

తల్లాడ జూన్ 3,సామాజిక తెలంగాణ న్యూస్...



రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ కేజీబీవీలో చదివిన బి. అఖిల ఎస్టీ విభాగంలో ప్రిపరేటరీ క్రింద ఐఐటీలో సీటు సాధించింది.కేజీబీవీ నుండి ఐఐటీలో సీటు సాధించి ప్రవేశం పొందనున్న తొలి విద్యార్థిని ఈమేనని పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. హనుమకొండ లోని ప్రత్యేక శిక్షణ శిబిరంలో అఖిల శిక్షణ పొంది.ఏడాది పాటు ఏదైనా ఒక ఐఐటీలో శిక్షణ ఇచ్చి 2027-28లో బీటెక్ లో ప్రవేశం కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. మరో ఏడుగురు విద్యార్థులు జేఈఈ మెయిన్ లో అర్హత సాధించి ఎన్ఐటీలు , ఇతర విద్యాసంస్థల్లో సీట్లు సాధిస్తారని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా అఖిలకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు

## అమ్మాయిపల్లి గ్రామంలో సైడ్ డ్రైనేజి కాలువల పనులు ప్రారంభం

**-గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడు,**

**-ఉప సర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి,**



**వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ**
చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో వీపనగండ్ల రోడ్ ప్రైమరీ స్కూల్ సీసీ రోడ్డు నుండి బస్టాండ్ వరకు ఉన్నటువంటి సైడ్ కాలువ లేకపోవడంతో వర్షాకాలం వర్షపు నీరుతో కాలనీ మొత్తం వరద నీటితో మునిగిపోవడం జరుగుతుంది. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల అవసరాలు సమస్యలు తీర్చడమే ముఖ్య ఉద్దేశంతో దృఢ సంకల్పంతో ముందుకు వెళుతూ అధికారుల దృష్టికి మరియు మంత్రి దృష్టికి తీసుకుపోయి ఈ కాలువ సమస్య పరిష్కారం చేయాలనే దృఢ సంకల్పంతో అధికారులను మంత్రి గారిని ఒప్పించి మెప్పించి పనులు ప్రారంభించడం జరిగింది. తక్షణమే స్పందించిన మంత్రివర్యుల సహాయ సహకారాలతో బుధవారం రోజున పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడు, ఉప సర్పంచ్ మాధవి మాధవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, వార్డు మెంబర్లు అల్లేన్న గౌడు, మహేశ్వరమ్మ సత్యారెడ్డి, ధర్గయ్య, పావని కవిందర్ గౌడు, మరియు యువ నాయకులు వెంకటేష్ నాయుడు, శ్యామ్ నాయుడు, సుకుమార్, బిట్టు, రామకృష్ణ, అనిల్ కుమార్ రెడ్డి, కాటమొని జనార్దన్ గౌడ్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని పనులు ప్రారంభించారు.

## జూన్ 10 లోపు పాఠశాలల మరమ్మతు పనులు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్**

**నల్లగొండ బ్యూరో, జూన్ 3 (సామాజిక తెలంగాణ )**
విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అన్ని మరమ్మతు పనులను జూన్ 10 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు), ఆర్‌సీఓలు, సంక్షేమ శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బడిబాట కార్యక్రమం ఏర్పాట్లు, ఎన్.ఆర్.జి. ఈ.ఎస్ నిధుల వినియోగం, పాఠశాల భవనాల మరమ్మతులు, పాఠశాల బస్సుల ఫిట్‌నెస్, అంగన్‌వాడీ కేంద్రాల సౌకర్యాలు, కేజీబీవీలలో పెండింగ్ పనులు, విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ, సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులు, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ తదితర మౌలిక వసతులు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలను పూర్తిచేసి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని



ఆదేశించారు. పాఠశాలల్లో ప్రహరీ గోడల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల్లో మూత్రశాలలు, తాగునీటి సౌకర్యాల కల్పన, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపడుతున్న పనులు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు యూనిఫాంలను అందజేయాలని, వాటి కుట్టు పనులను స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించాలని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో బియ్యం నిల్వలు, వంటశాలలు, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్స్, తరగతి గదుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా విద్యుత్, ప్లంబింగ్ వ్యవస్థలను పూర్తిగా తనిఖీ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని చెప్పారు. పాఠశాలల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలని, జీరో అడ్మిషన్లు ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి నమోదు సంఖ్య పెంచాలని అధికారులకు సూచించారు. జూన్ 12లోపు విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలని ఆదేశించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు ఏఐ ఆధారిత తరగతులు నిర్వహించాలని, పాఠశాలలలోనే ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మూడు భాషల్లో ప్రావీణ్యం సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ పబ్లిక్ మోడల్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి దశరథ. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి. జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర రావు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పిడి శేఖర్ రెడ్డి. సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## 108 మాత శిశు అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**మక్తల్ 03 జూన్ (సామాజిక తెలంగాణ)**
జిల్లాప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి ఉమ్మడి జిల్లా పోగ్రా మేనేజర్ రవికుమార్ 108 ఉచిత మాత శిశు అంబులెన్స్ వైద్య సేవలు వినియోగించుకోవాలి సునీల్ కుమార్( జిల్లా మేనేజర్) నారాయణపేట జిల్లా ఆసుపత్రి దగ్గర ఉండే ప్రభుత్వ 108 మాతా శిశువు అంబులెన్స్ ను ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్ గారు ఆకస్మిక తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా ఉద్యోగుల పనితీరు జిల్లా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు మరియు అంబులెన్స్ లో ఉండే మందులు మరియు రికార్డులను పరిశీలించి అత్యవసర సమయంలో అంబులెన్సులు ఆక్సిజన్ ఉంచుకోవాలని మరియు గోల్డెన్ అవర్ లోపు ప్రమాద బాధితులను ప్రభుత్వ హాస్పిటల్ చేర్చాలని108 సిబ్బందికి తగు సూచనలు చేశారు ఆయన వెంట జిల్లా మేనేజర్ సునీల్ కుమార్ మరియు 108 సిబ్బంది పాల్గొన్నారు .

## ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ బలమైన ప్రధానా - సిపిఐ

**మక్తల్ 03 జూన్ (సామాజిక తెలంగాణ)**
కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్న నరేంద్ర మోడీ బలమైన ప్రధాని ఎలా అవుతారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ ప్రశ్నించారు బుధవారం రాత్రి జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతం అధ్యక్షతన వనపర్తి సిపిఐ ఆఫీసులో జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ దేశాన్ని పాలించిన గత ప్రధానులు 55 వేల లక్షల కోట్లు అప్పులు చేసి ఎన్నో ప్రాజెక్టులు పరిశ్రమలు నిర్మించి ప్రజలకు ఉపాధి చూపించారన్నారు నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన 12 ఏళ్లలో రెండు లక్షల 50 వేల లక్షల కోట్లు అప్పులు తెచ్చి ఒక్క ప్రాజెక్టు పరిశ్రమ నిర్మించి యువతకు ప్రజలకు ఉపాధి కల్పించకపోగా సామాన్యులపై పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ వాణిజ సిలిండర్ల ధరలను పెంచారన్నారు ఫలితంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులకు భారంగా మారాయి అన్నారు 2014 ముందు మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నారని అంతర్జాతీయ మార్కెట్లో ఆనాడు బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర108 డాలర్లు ఉండగా రూ. 65 కే లీటర్ పెట్రోల్ లభించింది అన్నారు అయినప్పటికీ ఆనాడు బిజెపి ఆయనను బలహీనమైన ప్రధాని అని విమర్శించిందని నేడు



అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 98 డాలర్లు ఉందని కానీ పెట్రోల్ ధర మాత్రం రూ. 118 కి పెంచారన్నారు ప్రజలపై భారం మోపిన నరేంద్ర మోడీ బలమైన ప్రధాని ఎలా అవుతారని ప్రశ్నించారు రష్యా చమురు తక్కువ ధరకు భారతదేశం కొంటుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కొనవద్దని బెదిరిస్తే కొనటం లేదని ఇతర దేశాల నుంచి ఎక్కువ ధరకు కొన్ని చమురు భారం ప్రజలపై మోపారని అలాంటప్పుడు మోదీ బలమైన ప్రధానిగా బిజెపి ప్రచారం చేయటం బూటకమన్నారు దేశభక్తి మత విశ్వాసాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేస్తున్నారని ప్రజలు గ్రహించి బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని రైతు భరోసా చెల్లించాలని వరి మొక్కజొన్న పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాలకతీతంగా అర్హులకు ఇవ్వాలన్నారు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ కృష్ణవేణి గీత శ్రీరామ్ రమేష్ రాబర్ట్ మోష అబ్రహం కుతుబ్ గోపాల్ భరత్ నరసింహ శెట్టి తదితరులు పాల్గొన్నారు .

## ఇటుక బట్టీల్లో బాల కార్మికుల శ్రమ

**-అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు**

**-అసలు ఇటుక బట్టిలను చేకింగ్ చేస్తున్నారా**



**సామాజిక తెలంగాణ దోమ మండలం మే3**
దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి తాండ సమీపంలోని కొన్ని ఇటుక బట్టీల్లో బాల కార్మికులు పనిచేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి . చిన్నారులతో శ్రమ చేయించడం చట్టరీత్యా నేరమని ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్నప్పటికీ, ఇటుక బట్టీల్లో బాలలు పనులు చేస్తూ కనిపిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రభుత్వం, కార్మిక శాఖ, బాలల సంక్షేమ శాఖలు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, కొన్ని ఇటుక బట్టీల యాజమాన్యాలు నిబంధనలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్ట విరుద్ధమని పలుమార్లు హెచ్చరించినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న బాలల పరిస్థితిపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలికితీయాలని బాల కార్మిక వ్యవస్థను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చిన్నారులు విద్యాభ్యాసం వైపు అడుగులు వేయాల్సిన వయస్సులో శ్రమకు గురికాకుండా ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. .
.

## జిల్లా జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

**ఆమనగల్లు, జూన్ 03 (సామాజిక తెలంగాణ**
ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం ఆమనగల్లులో నూతన అదనపు కోర్టు భవన నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే ప్రస్తుతం షాద్‌నగర్ పరిధిలో ఉన్న సీనియర్ సివిల్ జడ్జి కోర్టును మహేశ్వరం ప్రాంతానికి మార్చాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఆమనగల్లులో శాశ్వత కోర్టు భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని ఇటీవల కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతి అందజేసినట్లు తెలిపారు. ఈ అంశంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి గణేష్ గౌడ్, క్రీడా



కార్యదర్శి సంతోష్ కుమార్, కార్యవర్గ సభ్యులు సర్దార్ నాయక్, న్యాయవాదులు మల్లేష్, కృష్ణ, శిరీష్ కుమార్, రమేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరుస్తాం మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్పల్లి సామాజిక తెలంగాణ.**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో ఎల్లమ్మ చెరువు మహంకాళి నగర్ పెట్రోల్ బంక్ వద్ద మ్యాన్ హోల్స్ నుండి వరద నీరు పొంగి రోడ్డు మీద ప్రవహించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం రాత్రి మరియు బుధవారం రోజు కూడా జల మండలి ఉన్నతధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నీటి పారుదల మరియు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో డ్రైనేజీ పైప్ లైన్ ధ్వంసమై సమస్య మొదలైందని, గత వారం రోజుల నుండి ప్రజల ఇబ్బందులను గుర్తించి పలుమార్లు సందర్శించి, నివారణ చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. సమస్యను పరిష్కరించడానికి శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ తో మరియు అధికారులతో మాట్లాడి మరమ్మత్తు పనులు చేస్తున్నామని తెలియచేసారు. ఈరోజు కూడా అధికారులతో కలిసి అక్కడే ఉండి ఎల్లమ్మ చెరువు వద్ద నీటి పారుదల పైప్ లైన్ నిర్మాణ పనులలో భాగంగా గతంలో తవ్విన గుంతలో జమైన నీటిని మోటార్ సహాయంతో తొలగించి సమస్యను పరిష్కరించామని తెలియచేసారు. వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులు మరియు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్మయంతో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలని అన్నారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామారం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున కొన్ని ఇబ్బందులు కూడా ఎదురవ్వుతున్నాయని వాటిని ప్రజలు అర్థం చేసుకుని నిర్మాణ పనులు పూర్తయ్యేవరకు ఓపికతో ఉండాలని, రోడ్డు విస్తరణ జరిగితే మన ఎల్లమ్మబండ ప్రధాన రహదారి ట్రాఫిక్ కష్టాలు తొలగి ప్రయాణం సాఫిగా సాగుతుందని వివరించారు. కార్యక్రమంలో జల మండలి సైబరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ నారాయణ, కూకట్పల్లి జోన్ జీఎం హరి శంకర్, డిజీఎం శ్రీనివాస్ రాజు. నాయకులు పాండు గౌడ్, పోశెట్టి గౌడ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, మరెళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, గుడ్ల శ్రీనివాస్, అంజయ్య యాదవ్, ఖలీమ్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐజా పట్టణ కేంద్రంలో ప్రజా పాలనా ప్రగతి నివేదిక బస్సుయాత్ర

**-వందలాదిగా తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు ఐజ పట్టణ ప్రజలు**
**-త్వరలోనే ఐజ మార్కెట్ యార్డు ఏర్పాటు కాబోతుంది.**
**-డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్**





**సామాజిక తెలంగాణ పత్రిక జూన్ 3**
జోగులమ్మ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ 20 కోట్ల నిధులు ఇవ్వడం. చరిత్రలో ఇదే మొదటి సారి ఐజ బస్సు యాత్రలో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ గారి స్పీచ్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ మల్లి రవి గారు చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక బస్సుయాత్ర అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ దేవాలయం వద్ద ప్రారంభమై నేడు అలంపూర్ నియోజకవర్గం లోని ఐజా పట్టణ కేంద్రంలో పర్యటించడం జరిగింది. వందలాదిగా జనం ప్రచార రథానికి బస్సుయాత్రకు బ్రహ్మరథం పట్టడం జరిగింది ఈ సందర్భంగా సంపత్ కుమార్ గారు మాట్లాడుతూ నేను రాజకీయాల్లోకి వచ్చింది పదవుల కొరకు కాదు ప్రజా శ్రేయస్సు కొరకు అలంపూర్ ప్రజలు నన్ను ఒకసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి నన్ను అత్యంత ఉన్నత స్థాయిలో నిలబెట్టారు దానికి నేను సర్వదా ఈ నియోజకవర్గానికి రుణపడి ఉంటారని నియోజకవర్గ అభివృద్ధిలో ముందు ఉంటానని సమత్ కుమార్ గారు తెలిపారు. ఐజ మండలంలోని సంపత్ కుమార్ గారి స్వస్థలం చిన్న తాంద్రపాడు గ్రామం ఉంటుంది కనుక హైజా పట్టణం పైన మిగతా అన్ని ప్రాంతాలకు అన్న నాకు మరింత ఎక్కువ ప్రేమ అభిమానం శ్రద్ధ ఉంటుందని సంపత్ కుమార్ గారు అన్నారు. మాయమాటలు చెప్పి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినటువంటి వారు మరియు ఎమ్మెల్సీగా కొనసాగుతున్నటువంటి వారు కర్నూలుకి పరిమిత మయ్యారు తప్ప ఏ రోజు కూడా ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల మధ్యలకు రాలేదని అన్నారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించడంతోపాటు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఐజ మున్సిపాలిటీ కి 20 కోట్లకు పైగా నిధులను ముఖ్యమంత్రి గారితో మాట్లాడి స్పెషల్గా తీసుకురావడం జరిగిందని అన్నారు. ఐజా పట్టణ అభివృద్ధి కోసం పెద్దపెద్ద సర్కిల నిర్మాణం మరియు పెద్ద పెద్ద వీధి దీపాల ఏర్పాటు సుందరీ కరుణ పనులు లాంటి అనేక అంశాలను అధికారులతో చర్చించి ఐజ పట్టణ మరియు ఐజ ప్రాంత ప్రజల మార్చే దిశగా మరింత ఉన్నత స్థానంలో ఇక్కడ ప్రాంత ప్రజలు ఉండేలా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఎంపీ మల్లు రవి గారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామస్థాయికి చేరువేయాలని ఉద్దేశంతో ఈ బస్సు యాత్రను చేపట్టినట్లు తెలిపారు దురదృష్టవశాత్తు నేను ఓడిపోయినప్పటికీ అలంపూర్ అభివృద్ధిలో ఎప్పుడూ ముందుంటానని ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఏ అర్ధరాత్రి అయినా నా తలుపు తట్టవచ్చని సంపత్ కుమార్ గారు అన్నారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్ట తిమ్మప్ప, అల్లంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ అయ్యా సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఐజ మున్సిపల్ కౌన్సిలర్లు షేక్షావల్లి ఆచారి సులోచన మైనర్ బాబు మద్దిలేటి మరియు, ఐజ మండల అధ్యక్షులు జయన్న ,,మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకపురం రాముడు , నరసింహ దేవేంద్ర మెహబూబ్ పాషా లక్ష్మీకాంతరావు, తిమ్మారెడ్డి సుధాకర్ గౌడ్, భాస్కర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు మండల అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ , మాజీ జెడ్పిటిసిలు, వివిధ పదవుల్లో ఉన్న ప్రముఖ ముఖ్య కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరవడం జరిగింది .

# గడ్డంపల్లిలో వారాంతపు సంత ప్రారంభం

**-సర్పంచ్ వెన్నెల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం**



**తెలకపల్లి, జూన్ 3 సామాజిక తెలంగాణ**
తెలకపల్లి మండలంలోని గడ్డంపల్లి గ్రామంలో వారాంతపు సంతను సర్పంచ్ బొక్క వెన్నెల బుధవారం ప్రారంభించారు.ప్రతి బుధవారం కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో పాటు చికెన్, మటన్, చేపలు కూడా సంతలో లభ్యమవుతాయని ఆమె తెలిపారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గౌతంపల్లి, అనంతసాగర్, రాయిపాకుల, వనపట్ల, మంతటి గ్రామాల ప్రజలు కూడా ఈ సంతను వినియోగించుకోవాలని కోరారు."వినియోగదారులకు తక్కువ ధరల్లోనే అన్ని రకాల కూరగాయలు అందుబాటులో ఉంటాయి. గడ్డంపల్లి గ్రామం కేవలం మూడు కిలోమీటర్ల పరిధిలో ఉండడం వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సంత సులభంగా చేరువ అవుతుంది" అని సర్పంచ్ వెన్నెల పేర్కొన్నారు .

# మోత్కూర్ గేట్ రైస్ మిల్ వద్ద రోడ్డుపై ట్రాక్టర్లు, లారీల పార్కింగ్‌తో ప్రయాణికులకు ఇబ్బందులు




**సామాజిక తెలంగాణ దోమ మండలం మే3**
దోమ మండల ఈ మోత్కూర్ గేట్ సమీపంలో ఉన్న రైస్‌మిల్ వద్ద రోడ్డుపై ట్రాక్టర్లు, లారీలు నిలిపివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిగి మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై గత నెల రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని స్థానికులు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా భారీ వాహనాలు నిలిపివేయడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుండటమే కాకుండా ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని వారు పేర్కొంటున్నారు. ఇటీవల రోడ్డుపై నిలిపి ఉంచిన లారీని ఓ ద్విచక్ర వాహనదారుడు వెనుక నుంచి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన ఘటన జరిగినప్పటికీ సంబంధిత అధికారులు లేదా యాజమాన్యం స్పందించలేదని ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై రైస్‌మిల్ యాజమాన్యం స్పందించి ట్రాక్టర్లు, లారీలను రోడ్డుపై కాకుండా ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు .

# ఈనెల 7న పెన్కాక్ సిలాట్ పోటీలు



**మందమర్రి జులై 03 (సామాజిక తెలంగాణ):**
పట్టణంలోని సిఈఆర్ క్లబ్ నందు ఈ నెల 7వ తేదీన మంచిర్యాల జిల్లా స్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా పెన్కాక్ సిలాట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. పెన్కాక్ స్పోర్ట్స్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి క్రీడలను ఎంచుకున్నామని ఈ యొక్క క్రీడా కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందింది అన్నారు.అలాగే ఈ యొక్క క్రీడలో జాతీయస్థాయిలో పతాకాలు సాధించినటువంటి విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఉద్యోగ నోటిఫికేషన్ లో రిజర్వేషన్స్ వర్తిస్తాయని అలాగే ఇంతకు ముందు యొక్క క్రీడలో చాలామంది ఉద్యోగాలు ఇతర రాష్ట్రాల క్రీడాకారులు పొందారని తెలిపారు. ఈ యొక్క క్రీడా తెలంగాణ రాష్ట్రానికి కొత్తది అయినప్పటికీ త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యొక్క క్రీడకు గుర్తింపు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఈ 7తారీకు జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందినటువంటి విద్యార్థులు 14 వ తారీకు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో పెన్కాక్ సిలాట్ స్పోర్ట్స్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రాజేశ్వర్. కోశాధికారి మోయిన్ ఖాన్. సలహాదారులు రంగ రమేష్. జాయింట్ సెక్రెటరీ వినయ్ తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ రాష్ట్ర విఓఏల సమ్మె విరమణ



**సామాజిక తెలంగాణ దోమ మండలం మే3**
తెలంగాణ రాష్ట్రంలో విఓఏలు తమ డిమాండ్లను నెరవేర్చాలని గత పద్నాలుగు రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించుకున్నారు. మంత్రి సీతక్క మరియు సేర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తమ డిమాండ్లను నెరవేరుస్తామని మాట ఇచ్చినందుకు ఈ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని దోమ మండల ఏపిఎంకి వినతి పత్రాన్ని అందజేశారు. విఓఏల డిమాండ్లను నెరవేర్చనీ యెడల మళ్ళీ నిరాహార దీక్షాలె కాకుండా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ గ్రామ విఓఏ భాగ్యలక్ష్మి, వివిధ మండల విఓఏలు పాల్గొన్నారు .

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి**



షాద్‌నగర్, జూన్ 3 (సామాజిక తెలంగాణ) : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు సబ్సిడీతో అందించాలని, నెలకు రూ.10 వేల వేతనం హామీని అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు అలివేలు డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను కలసి వినతిపత్రం అందజేశారు. కార్మికులకు 12 నెలల గౌరవ వేతనం, 60 ఏళు దాటిన వారికి రూ.1 లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్, 58 ఏళ్లు దాటిన వారికి నెలకు రూ.3 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు.అదనంగా హెల్త్ ఇన్సూరెన్స్, ఈఎస్ఐ సౌకర్యం, ప్రభుత్వ గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, ప్రతి నెల ఒకటో తేదీలోపు బిల్లుల చెల్లింపు వంటి డిమాండ్లను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అక్కమ్మ, సత్తెమ్మ, నిర్మల, అనిత, నీలమ్మ, షాహినా బేగం, ఖైరున్, సావిత్రి, కళావతి, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం

**-వెల్దండలో నిరుపేద కుటుంబానికి తోడ్పాటు ఱ ఇచ్చిన గోలి శ్రీనివాస్ రెడ్డి**



వెల్దండ, జూన్ 3(సామాజిక తెలంగాణ) : వెల్దండ మండలంలోని అంకమౌనికుంట గ్రామానికి చెందిన మొకరాల వెంకయ్య ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.25,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆర్థిక ఇబ్బందులతో ఇల్లు నిర్మించుకోలేని నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం సామాజిక బాధ్యత" అని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.వెంకయ్య కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం - ఘన సన్మానం



కడ్తాల్, జూన్ 3 (సామాజిక తెలంగాణ) కడ్తాల్ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి నూతన పాలకవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఆలయ ఈవో మోహన్ రావు ఆధ్వర్యంలో గూడూరు జంగారెడ్డి చైర్మన్‌గా, సభ్యులుగా రమేష్ గౌడ్, పిప్పళ్ళ యాదయ్య, బాచిరెడ్డి మంజుల, రాంచందర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆమనగల్ సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా నూతన పాలకవర్గాన్ని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ, "దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది. నూతన పాలకవర్గం ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి. నేను కూడా నా శక్తి మేరకు సహకరిస్తాను" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి, ఉపసర్పంచ్ యాదిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు, డిసిసి ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారుద.

# ఉమ్మడి పాలమూరు జిల్లా దశ దిశను మార్చనున్న సీఎం పర్యటన-మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ 03 జూన్ (సామాజిక తెలంగాణ) అత్యంత ప్రతిష్టాత్మకంగా నేడు జరగనున్న సీఎం పర్యటన ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల దశ దిశ ను మార్చివేస్తుందాన్నారు రాష్ట్ర క్రీడా పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మక్తల్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ గ్రౌండ్లో సీఎం పర్యటనపై మంత్రి అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గురువారం మధ్యాన్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్లో మక్తల్ లో బీసీ వెల్ఫేర్ స్కూల్ మైదాన ప్రాంగణానికి చేరుకున్న అనంతరం మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు కృష్ణా భీమా నదులపై బ్రిడ్జి కం బారేజ్ లను నిర్మించాలని గత కొన్ని రోజుల నుండి కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు గారితో పలు దఫాలుగా చర్చించడం జరిగిందని మంత్రి వెల్లడించారు ఇరు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉంది కాబట్టి కొత్తగా కట్టబోయే ప్రాజెక్ట్ లకు ప్రయోజనకరంగా ఉంటుందని స్పష్టం చేశారు అటు కర్ణాటక రాష్ట్రంలో అడుగడుగునా బ్రిడ్జి కం బారేజ్ లు ఉన్నాయని ఇక్కడ మన రాష్ట్రం లో కూడా సాగు తాగు నీటి అవసరాల కోసం బారేజ్ లు కట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు బ్యారేజీలు కట్టుకోవడం ద్వారా వర్షాకాలంలో వృధాగా పోతున్న వందల టీఎంసీల నీటిని కాపాడుకోవచ్చని మంత్రి తెలిపారు గత పాలకులు బ్యారేజీల నిర్మాణాన్ని పట్టించుకోలేదన్నారు ఇప్పుడు ఇక్కడి ప్రాంత రైతాంగాన్ని ప్రజలను దృష్టిలో ఉంచుకొని సాగు తాగు నీటికి శాశ్వతం పరిష్కారం దిశగా నేడు ముఖ్యమంత్రి ఉమ్మడి పాలమూరు




జిల్లా వ్యాప్తంగాప్రాజెక్ట్ లపై ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు మక్తల్ ప్రాంతం లో కృష్ణా భీమా నదులపై నిర్మించతలపెట్టిన ప్రతిపాదిత బ్రిడ్జి కం బారేజ్ లకు ఇరు రాష్ట్రల ముఖ్యమంత్రులు ఒప్పుకున్నారని తెలియజేశారు అదేవిధంగా తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ గూడ బల్లూర్ నుండి తంగిడి మీదుగా హైవే లను కలుపుతూ భీమా నదిపై వంతెనను నిర్మిస్తే ఇరు రాష్ట్రాలకు కనెక్టివిటీ పెరిగి ప్రజలకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు ఈ వంతెన నిర్మాణం పై రేపు సీఎంకు ఏరియల్ సర్వే ద్వారా వివరించనున్నట్లు మంత్రి తెలియజేశారు పెండింగ్ లో ఉన్న భూత్పూర్ నేరేడుగామ్ ముంపు గ్రామాల ప్రజలకు సరైన పరిహారం ప్రకటించేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వివరించారు అగమ్యగోచరశీ గా ఉన్న ముంపు గ్రామాల ప్రజల కష్టాలను రేపు ముఖ్యమంత్రి కి వివరించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు ముంపు గ్రామాల ప్రజలకు 1500 కోట్ల రూపాయలు నష్ట పరిహారం ఇచ్చేందుకు అంగీకరించిన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా 99 శాతం రైతులను ఒప్పించి భూ నిర్వాసితులకు ఎకరానికి 20 లక్షల రూపాయలు ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదన్నారు భూత్పూర్ రిజర్వాయర్లో 15 టీఎంసీ ల నీటిని నిలుపుకోవడానికి అవకాశం కల్పించేలా రేపు జరగబోయే ఏరియల్ సర్వే ద్వారా సీఎంకు వివరిస్తానని మంత్రి తెలిపారు భూత్పూర్ రిజర్వాయర్లో 15 టీఎంసీల నీటిని నిలుపుకోగలిగితే ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని మంత్రి వెల్లడించారు. రేపు జరగబోయే సీఎం పర్యటనను విజయవంతం చేయాలని రైతులకు ప్రజలకు మంత్రి వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు.

# దైవభక్తితో మానసిక ప్రశాంతత

**- నూతన పాలకవర్గాన్ని సన్మానించిన ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా**

**- ఘనంగా కడ్తాల్ చెన్నకేశవ స్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం**



ఆమనగల్లు, జూన్ 03 :(సామాజిక తెలంగాణ) ప్రతి ఒక్కరిలో దైవభక్తి కలిగి ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. బుధవారం కడ్తాల్ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ గా గూడూరు జంగారెడ్డి, సభ్యులుగా రమేష్ గౌడ్, పిప్పళ్ళ యాదయ్య, బాచిరెడ్డి మంజుల, రాంచందర్ నాయక్ లను ఆలయ ఈవో మోహన్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గంప వెంకటేష్ గుప్తా ఆలయ చైర్మన్ గూడూరు జంగారెడ్డి తో పాటు సభ్యులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పాలకవర్గం ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి కోసం తన శక్తి మేరకు కూడా కృషి చేస్తానని గంప వెంకటేష్ గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి, ఉపసర్పంచ్ యాదిరెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు కేశవులు గౌడ్, నాగరాజు, కొప్పు కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అమృతం పాండు, కృష్ణ, గుద్దేటి సత్యనారాయణ గుప్తా, గుద్దేటి వెంకటేష్ గుప్తా, గుద్దేటి వీరేందర్ గుప్తా, గూడూరు సురేందర్ రెడ్డి, బాచిరెడ్డి రమణారెడ్డి, ఏ సంతోష్, కంబాలపల్లి అంజి, రామచంద్రి, మంగళపల్లి నరసింహ, జంగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శారదా బిచ్యా నాయక్, బాచిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**-బడిబాట కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేసిన తల్లిదండ్రులు**



ఎలిగేడు, జూన్ 3 (సామాజిక తెలంగాణ) ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ కప్పల ప్రవీణ్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్ రావు మాట్లాడుతూ, "బడీడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే డిజిటల్ విద్యాభోధన జరుగుతోంది. గత రెండేళ్లుగా పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నాం" అని పేర్కొన్నారు.గ్రామసభలో తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్న ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, ఉచిత సౌకర్యాలను వివరించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల చైర్‌పర్సన్ రేఖ, హెచ్ఎం జ్ఞానేశ్వర్, పంచాయతీ కార్యదర్శి అంజలి, సిఆర్పి లక్ష్మీనారాయణ, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, సరోజ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

**-అవగాహన కార్యక్రమంలో సూచనలు చేసిన సర్పంచ్ ప్రవీణ్**



ఎలిగేడు, జూన్ 3 (సామాజిక తెలంగాణ) గ్రామాన్ని స్వచ్ఛంగా, పరిశుభ్రంగా . ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ కప్పల ప్రవీణ్ అన్నారు.ఎలిగేడు జీపీ కార్యాలయంలో బుధవారం ఎస్.జీ.ఎస్.జే-2026 అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది. తడి--పొడి చెత్తను వేరు చేయాలి. వర్షాకాలంలో బావులు, కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. రోడ్లపై మురికినీరు నిల్వ లేకుండా చూడాలి. దోమల నివారణకు చర్యలు చేపట్టాలి" అని సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముంజం నరేశ్, పంచాయతీ కార్యదర్శి అంజలి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran<
printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com